
# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 27, జూన్ 2025 | 16 పేజీలు


## గ్రామాల్లో పట్టు తప్పుతున్న ప్రజా పాలన




# ఇంకెన్నాళ్ళు

## స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న నాయకులు

### పదహారు నెలల నుండి సాగుతున్న ప్రత్యేక అధికారుల పాలన నిధుల లేమి..

### పని భారంతో కార్యదర్శుల బెంబేలు

బీర్ పూర్ ప్రభాతవార్త : పత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పట్టుతప్పుతున్న ప్రజా పాలన గ్రామాలలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు పూర్తిస్థాయిలో చేరకపోవడంతో ప్రజలు ప్రభుత్వ పథకాల కోసం సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. గ్రామ సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు 16 నెలలు గడుస్తుండటంతో పాటు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎంపీపీల పదవి కాలం కూడా ముగిసి 13 నెలల కాలం అవుతుంది. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు.

16వ పేజీలో...



## అందరి భాగస్వామ్యంతోనే మత్తు పదార్థాలు

# పూర్తిస్థాయిలో నిర్మూలన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అడిషనల్ కలెక్టర్ బిఎస్‌లతలు జండా ఊపి ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టేడియం వరకు నిర్వహించడం జరిగింది. మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి,యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు.

2వ పేజీలో...

జిల్లా కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్ములన అవగాహన ర్యాలీ

డ్రగ్స్, గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు




2 లో..

### ఇంటర్నేషనల్ డే.. అగైనెస్ట్ డ్రగ్ అబ్యూస్ దినోత్సవంలో మెరిసిన జమ్మికుంట


## కాకతీయ విద్యార్థులు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో గురువారం ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్ అబ్యూస్ డే సందర్బంగా ఎనిమిది మండలాల స్థాయిలో ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వకృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో జమ్మికుంట పట్టణానికి చెందిన కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు వకృత్వ, వ్యాసరచన పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి హుజురాబాద్ డివిజన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజయం సాధించారు.

## ఆదివాసీల.. భూములు వారికే దక్కాలి..

జివో 49ని రద్దు చేయాలి.. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్..

2లో...










# ఆదివాసీల.. భూములు వారికే దక్కాలి..

## జివో 49ని రద్దు చేయాలి..

### భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

### తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఆదివాసీ ప్రజలు వేల సంవత్సరాలుగా వారి హక్కుల కోసం జల్, జంగల్, జమీన్ ఉద్యమానికి నాయకత్వం వహించి, అమరులైన ఆదివాసీ బిడ్డల స్ఫూర్తిగా కొమురం భీం పేరుతో ఏర్పాటు అయిన జిల్లాలోని 339 గ్రామాల ప్రజలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం తెచ్చిన జివో 49ని తక్షణమే రద్దు చేయాలని, ఆదివాసీ పోడుభూముల సాగుకు రైతు భరోసా సహాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ గురువారం పత్రికలకు విడుదల చేసిన ఒక సుదీర్ఘ లేఖలో డిమాండ్ చేసారు. ఆ జివో ఉద్దేశం జంతువుల కోసం కాదు.. అనేది వాస్తవం. ఇది మానవ పులులైన మావోయిస్టుల కోసం మోడి, అమిత్‌షాలు వారి మానసపుత్రులైన ఆదానీ, అంబానీల కార్పోరేట్ సంస్థల కోసం అన్న విషయం జనం గ్రహించాలని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఆదివాసీ ప్రజల వారి సంస్కృతి సాంప్రదాయాలను, వారి జీవన విధానాలను అటవి సంపదన కొల్లగొట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నాయని, తెలంగాణలో ఉన్న 33జిల్లాల పరిదిలో 3జిల్లాలు పూర్తిగా కనమరుగు కానున్నాయని, వాటిలో కొమురం భీం జిల్లా, ములుగు జిల్లా, భద్రాద్రి జిల్లాలు ఇక రానున్న కాలంలో తెలంగాణ చిత్రపటంలో ఇక కనపడవని, తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాలలో, సుమారు 10నియోజకవర్గాలు రానున్న రోజుల్లో వాటి ఊసే ఉండదని, మావోయిస్టు నేత లేఖలో ఉదహరించారు. భారతదేశం లోని మైదాన ప్రాంతాలు చెరువులు, నదులు, కొండలు, గుట్టలు మొదలగు వాటిని సర్వనాశనం చేసిన దోపిడిదారులు ఇక భారతరాజ్యాంగంలోని ఐదోవ, ఆరోవ షెడ్యూల్ ప్రాంతాలను, సంపదను దొంగలించడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని, ఇందుకోసం జంతుసంరక్షణ, పర్యావరణం పరిరక్షణ పేర్లతో దేశ మూలవాసులైన ఆదివాసులను అడవి నుండి పూర్తిగా బయటకు వెళ్లగొట్టడానికి పెద్ద ఎత్తున పోలీస్ బలగాలతో చిత్రహింసలకు గురిచేస్తూ చంపుతున్నారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. టైగర్ ఫారెస్ట్ కారిడర్ పేరుతో ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని సిర్పూర్ యు, వాంకిడి, జైనుర్, కెరమేరి, ఆసిఫాబాద్, రెబ్బన, కాగజ్‌నగర్, నార్నూర్, సిర్పూర్ టి, చింతల మానసపల్లి, గాజుగూడ, బెజ్జూర్, లింగాపూర్, పెంచికల్‌పేట మొదలగు మండలాలలోని ప్రజలను ఖాళీ చేయాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నదని, ఆ ప్రయత్నాలను విరమించుకోవాలని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. ఇప్పటికే అనాలోచిత విధానాల వల్ల ఐకరాజ్యసమితి నిపుణులు, మానవహక్కుల సంఘాలు, భారత ప్రభుత్వానికి ఇలాంటి ప్రయత్నాలు మానుకోవాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని జగన్ తన లేఖలో గుర్తు చేసారు. ఇప్పటికే ప్రభుత్వం కిల్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆదివాసీలను అడవికి దూరం చేసారని, వారి బ్రతుకులను రోడ్డు పాలు చేసారని, వారు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు కల్పిస్తామని హామీలు ఇప్పటికి మొదలుకాలేదని, తక్షణమే ప్రభుత్వం వారికి భూ పట్టాలు అందించాలని, వారు దున్నుకుంటున్న భూములకు రైతు భరోసా ఇవ్వాలని జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. పోడుభూమిలో వ్యవసాయం చేసుకుం టున్న ఆదివాసీ ప్రజలను ప్రభుత్వం బెదిరింపులకు గురిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు, ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రజలను ఆరెస్టులు చేస్తూ, కేసులు పెడుతూ, బెదిరింపులకు గురిచేస్తున్నారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు.

### ఆదివాసీలను మంత్రి సీతక్క పట్టించుకోవడం లేదు..

ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్ సీతక్క అలియాస్ దనసరి అనసూర్య తన సొంత నియోజకవర్గంలో ఆదివాసీలు అనేక అగచాట్లకు గురవుతుంటే పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, అవమానకరమని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న సీతక్క ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదు. అంటూ మావోయిస్టు నేత జగన్ తన లేఖలో సూటిగా ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలోని ఐదోవ షెడ్యూల్‌లో 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చినటువంటి పెసా చట్టం గురించి 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్‌ఆర్‌ఏ 1/70 చట్టం గురించి మంత్రి సీతక్క మర్చిపోయిందా..? అంటూ మావోయిస్టులు లేఖలో ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఆదివాసీల గురించి, భారత రాజ్యాంగం గురించి, పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్ధం కావడం లేదా..? అంటూ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. ప్రజలారా.. ప్రజాస్వామిక వాదులారా, మేధావుల్లారా.. ఆదివాసీ ప్రజలపై జరుగుతున్న కుట్రలను ఆడ్డుకుని వేల సంవత్సరాలుగా వారు సాగు చేసుకుని జీవిస్తున్న పొడు భూములు వారికే దక్కే విధంగా ఆదివాసీ హక్కుల అమలు కోసం అందరు అండగా నిలవాలని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ తన సుదీర్ఘ లేఖలో వివరించారు.




ఇంటర్నేషనల్ డే.. అగైనెస్ట్ డ్రగ్ అబ్యూస్ దినోత్సవంలో మెరిసిన

# జమ్మికుంట కాకతీయ విద్యార్థులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో గురువారం ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్ అబ్యూస్ డే సందర్బంగా ఎనిమిది మండలాల స్థాయిలో ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వకృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో జమ్మికుంట పట్టణానికి చెందిన కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు వకృత్వ, వ్యాసరచన పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి హుజురాబాద్ డివిజన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజయం సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు జమ్మికుంట సిఐ రామకృష్ణగౌడ్ గెలుపొందిన విద్యార్థులకు కరీంనగర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి తీసుకెళ్లగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ అలంలు హజరైయ్యారు. అత్యంత ప్రతిభ కనబర్చి గెలుపొందిన విద్యార్థులకు పోలీస్ కమీషనర్ గౌస్ అలం చేతుల మీదుగా ప్రథమ బహుమతి హిఫ్జా ఖాతూన్, ద్వితీయ బహుమతి యు ప్రాచి, తృతీయ బహుమతి ఎస్ కౌసల్యలకు సిపి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ సందర్బంగా జిల్లా పోలీస్ కమీషనర్ విద్యార్థి లోకానికి బలమైన సూచనలు చేసారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని, విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, కీడల వల్ల శారీరక దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం కల్గి ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. ఏ విద్యార్థి అయితే తన జీవితంలో మత్తు, మాదక పదార్థాలకు దూరంగా ఉంటారో.. వారు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా తన నూరేళ్ల జీవితాన్ని సంతోష దాయకంగా గడుపుతాడని విద్యార్థులకు పోలీస్ కమీషనర్ గౌస్ అలం సూచించారు. కాకతీయ కళాశాలో గెలుపొందిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత ఆవిర్నేని సుధాకర్ రావు వారిని ఘనంగా అభినందించారు. కాకతీయ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులు గత 30 సంవత్సరాలుగా పదోవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలతో పాటు కరీంనగర్ జిల్లా స్థాయిలో ఏ పోటీ పరీక్షలు నిర్వహించిన ఆ పోటీలలో మెరుపువలే మెరుస్తూ, ఇటు విద్యాసంస్థలకు, జమ్మికుంట ప్రాంతానికి, తమ తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు సంపాదిస్తున్న విద్యార్థుల పట్ల తనకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రావు, రవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## అందరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలు

# పూర్తిస్థాయిలో నిర్మూలన

### జిల్లా కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్ములన అవగాహన ర్యాలీ డ్రగ్స్, గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత లు జండా ఊపి ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టడియం వరకు నిర్వహించడం జరిగింది. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి,యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న చాలావరకు నేరాలు మత్తు పదార్థాలకు బానిస అయిన వారు చేసినవే అని మత్తు పదార్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ యొక్క ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారని యుక్త వయసులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంట్టుందని చెడు అలవాట్లను దూరం చేసుకొన మంచి అలవాట్లను ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి రాగలుగుతారని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ... సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దుని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ యువతకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ కళాబృందం జిల్లా లో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు అమ్మడం, సేవించడం రెండు నేరమని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని వివిధ శాఖల అధికారులతో కలిసికట్టుగా పని చేసి డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు.



## దొంగతనం కేసులో

# నిందితునికి 6 నెలల జైలు శిక్ష

**జగిత్యాల పట్టణ అర్బన్ ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ ప్రాంతానికి చెందిన బాధితురాలు బొమ్మ గంగరాజు తేదీ 30102018 మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బందువు ల ఇంట్లో జరిగిన ఒక కార్యక్రమానికి వెళ్ళి సుమారు మధ్యాహ్నం 4 గంటల సమయంలో తిరిగి వచ్చినప్పుడు తమ ఇంటి తాళాలు పగలగొట్ట బడ్డాయని గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి విలువైన ఆభరణాలు, వస్తువులు మరియు మొబైల్ ఫోన్ దొంగిలించరని గమనించి జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు దొంగతనం చేసిన వ్యక్తి ఎండి.అక్తర్ 39 సంవత్సరాలు, టిఆర్ నగర్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచడం జరిగింది. కోర్టులో నిందితుడు నేరం అంగీకరించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష,200 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి శ్రీమతి శ్రీనిజ కొహిర్కర్ । అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జగిత్యాల తీర్పునిచ్చారు. ఇట్టి కేసులో కోర్టు హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రావు, అసిస్టంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ గారిని ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అభినందించారు.

# స్థానిక ఎన్నికలకు సమరం

**- సెప్టెంబర్ 30లోగా.. ఎన్నికల జరపాలని హైకోర్టు తీర్పు**

**-రిజర్వేషన్ల అమలుపై అనేక సందేహాలు..**

**-ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు**

ప్రభాతవార్త కోనరావుపేట:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ఆరు నెలలకే సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఏడాది కాలంగా ప్రత్యేక అధికారులచే పాలన నిర్వహిస్తు న్నారు. వెనువెంటనే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సి పాలిటీల పదవీకాలం సైతం ముగిసింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయ కులు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆందోళనలు చేశారు. కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఒకవైపు కేంద్రప్రభుత్వం బీసీ కులగణనపై విధానం పరమైన నిర్ణ యం తీసుకోకపోవడం.... హైకోర్టు స్థానిక ఎన్నికలు జర పాలని ఆదేశాలు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకూన పెట్టింది. ఎట్టకేలకు హైకోర్టు బుధవారం ఇచ్చిన తీర్పుతో సెప్టెంబర్ 30 లోగా స్థానిక ఎన్నికల నిర్వహించాలని ఆదే శాలు జారీ చేయడంతో ప్రభుత్వం ఆ అడుగులు వేయ డానికి సిద్ధమవుతోంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహిం చకపో వడంతో పంచాయతీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ స్థానిక సమ స్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలమైంది. ము ఖ్యంగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావలసిన వార్షిక ప్రణాళిక నిధులు రాకపోవడంతో గ్రామ అభివృద్ధి కుంటుపడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ కులగణనను చేసి రిజర్వేషన్లను పెంచుతామనిహామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగా బీసీ కులగనున చేసి నలభై రెండు శాతం బీసీలు ఉన్నారని, అదే స్థాయిలో స్థానిక ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయిం చుకుంది. బీసీ కులగణన నివేదికను కేంద్రానికి పంపి చట్టబద్ధ కల్పించాలని రాష్ట్రం కోరింది. ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.



ఇదే సమయంలో ఏడాదికి మించి ప్రత్యేక పాలన కొనసా గించరాదని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో రాష్ట్రప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమ వుతోంది. 30 రోజులలో వార్డు సర్పంచ్ మున్సిపాలిటీ కౌన్సి లర్ల రిజర్వేషన్లను పూర్తి చేసి కోర్టుకు నివేదించిన తర్వాత వెనువెంటనే ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకునే అవకా శాలు ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో260గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం ఓటర్లు 346259 ఇందులో పురుషులు 167686 మహిళ ఓటర్లు 178553 ఉన్నారు ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహించాల్సి న అవసరం ఉన్నది రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఇప్పటికే అనేకసార్లు క్యాబినెట్ సమావేశం నిర్వహిచారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోతే బీసీరిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో చర్చి స్తోంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు.. కేంద్రం సహకరించకపోతే పార్టీ పరంగా రిజర్వేషన్లు కేటాయించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విధానం పార్టీ పరంగా కొంత నష్టం కలిగిన ప్రత్యామ్నాయ అవకాశాలు లేకపో వడంతోపాతరిజర్వషాను లను పాటించే అవకాశాలుకనిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని గూడ్స్ ఆటో ట్రాలీ ఢీ

**- ఇద్దరికి తీవ్ర గాయాలు**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రములోని బస్టాండ్ సమీపములో గురువారం ద్విచక్ర వాహనాన్ని గూడ్స్ ఆటో ట్రాలీ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.... వీణవంక మండలము బేతిగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోరే సారయ్య అదే గ్రామానికి చెందిన శ్రీరామ్ సంపత్ తో తన వాహనము మండల కేంద్రానికి వస్తుండగా వీణవంక బస్ స్టేషన్ సమీపములో వీణవంక మండల కేంద్రానికి ఆటో ట్రాలీ డ్రైవర్ దాసారపు కుమార్ వెనుకకు తీస్తుండగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న గ్రామస్థులు వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీని పై ఎస్ఐ తిరుపతి ని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలి

**–జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

రైతులకు జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్ విద్యుత్ ప్రమాదాల పట్ల పలు సూచనలు చేశారు రైతులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదన్నారు తెగిపడిన వేలాడుతున్న వదులుగా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాగకూడదన్నారు ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టీజీఎన్ పీ డీసీఎల్ టోల్ ఫ్రీ న.1912 ద్వారా తెలియజేయాలన్నారు పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫర్మర్లు స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాక కుండా అప్రమత్తం చేయాలనీ కోరుతున్నామన్నారు ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు ఫుట్ వాల్వులు సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి కావున కరెంటు మోటార్లను కాని పైపులను కాని ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదని వ్యవ సాయ పంపుసెట్లను స్టార్టర్లను విధిగా ఎర్తింగ్ చేయాలన్నారు రైతులు స్వయంగా చిన్న పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. అర్హత కలిగిన ఎలెక్ట్రీషియన్ తో పనులు చేపిం చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నందున రైతులు అప్రమతంగా ఉండాలని ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరారు ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టీజీఎన్ పీ డీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు

## స్వశక్తి సంఘాల సభ్యులు ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల మహిళ స్వశక్తి సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగ డానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహి ళా శక్తి ఆయా యూని ట్లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అందు కోసం మహిళ సంఘాలకు బ్యాంక్ లింకేజి స్త్రీనిధి గ్రామ సంఘం తదితర రుణాలు ఇతర సబ్సిడీ రుణాలను అందివ్వడం జరుగుతుందని జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత అన్నారు గురువారం రోజున జగిత్యాల రూరల్ అర్బన్ మండలాల్లోని ఆయా గ్రామాల మహిళసంఘాల సభ్యులు జగిత్యాల పట్టణంలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను సందర్శించడం జరిగిందిమోతే గ్రామం కి చెందిన పలువురు సభ్యులు జగిత్యాల లలో ఏర్పాటు చేసుకున్న యూనిట్లు గడియారం వద్ద గల మార్కెట్ లో ఉన్న రాజవ్వ అటుకులు టీ హోటల్ ముకుందా రేడిమెడ్ మేన్స్ వేర్ మహాలక్ష్మి శ్రీ లేడిస్ మేన్స్ వేర్ రూరల్ మండలం సోమన్ పల్లి గ్రామానికి చెందిన సభ్యురాలు ఏర్పాటు చేసిన సునీతా భ్యూటీ పార్లర్ తదితర యూనిట్ల ను సందర్శించి యూనిట్ల ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్త చేశారు. సెర్ప్ సిబ్బంది మహిళ సంఘాల ఆర్థికాభివృద్ధి కోసం పాటుపడటం జరుగుతుందని ఆయా గ్రామాల్లో ఉన్న గ్రామ సంఘాలు వి. ఓ. ఏ. లు ఇలా యూనిట్లను ఏర్పాటు చేయించి ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు పూర్తి చేయాలానీ అన్నారు ఈ కార్యక్ర మంలో జిల్లా నాన్ ఫామ్ ఎపియం కోల. చక్రవర్తి, మండల ఎపియం వోదెల.గంగాధర్, సీ. సీ. బి. రవీందర్ మోతే గ్రామ సంఘం అధ్యక్షురాలు లత వి. ఓ. ఏ. మమత జానీత ఆయా యూనిట్ల సభ్యురాళ్లు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ మంత్రివర్యులు , తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జీ. రాజేశం గౌడ్ బంధువు రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చికటి లక్ష్మీ శ్రీనారాయణ గౌడ్ ఇటీవల అకాలమరణం చెందారు. ఈ విషయం తెలిసిన రాజేశం గౌడ్ కరీంనగర్ లోని వారి నివాసానికి చేరుకొని, ఆయనకు గాఢమైన శ్రద్ధాంజలి ఘటించారు.




## పాఠశాలలో కొడుకును చూసేందుకు వచ్చి తల్లి మృతి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



పాఠశాలలో చదువుతున్న కొడుకును చూసేందుకు వెళ్లిన తల్లి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన గురువారం వేములవాడ పట్టణంలో చోటు చేసు కుంది. జగిత్యాల మండలం పోలాస గ్రామానికి చెందిన నల్లూరి చందన (32) గురువారం వేములవాడ పట్టణంలోని శ్రీరాజరాజేశ్వరి సాంస్కృత పాఠశాలలో తన కుమారుడిని చూసేందుకు భర్తతో కలిసి వచ్చింది. వాష్ రూమ్ కి వెళ్లి వచ్చి కండ్లు తిరుగుతున్నాయని కూర్చుండిపోయి స్పృహ కోల్పోయింది. దీంతో హుటాహుటిన వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. గుండెపోటు వచ్చి మృతి చెందినట్లుగా వైద్యులు భావిస్తున్నారు. కొడుకును చూసి ఎందుకు వచ్చి అకాల మరణం పొందిన ఆ తల్లి పరిస్థితిని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఎసిబి సోదాలు

**-పలు ఫైళ్లు, రూ.60,450 నగదు స్వాధీనం**

**-వివరాలను వెల్లడించిన ఎసిబి డిస్పి విజయ్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లిలో గల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో పెద్ద ఎత్తున గురువారం ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు చేపట్టారు. ఎసిబి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సోదాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఈ తనిఖీ నిర్వహించారు. పెద్దపల్లి నుంచి పలుమార్లు ఏజెంట్ల ద్వారా రవాణా శాఖ అధికారులు న్యూ వెహికల్స్ రిజిస్ట్రేషన్, రెన్యువల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి పెద్ద మొత్తంలో స్థానిక ఏజెంట్ల ద్వారా మామూలు తీసుకున్నట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో తనిఖీలు నిర్వహించినట్లు ఎసిబి డిస్పి విజయ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. తనిఖీల్లో భాగంగా ఆరుగురు ఏజెంట్లు, ఇద్దరు డ్రైవర్స్ విశ్వాసనీయ సమాచారం ప్రకారం జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, ఇద్దరు ఎంవిఐలు శివ స్వప్న, మసూద్, ఎఎంవిఐ మధు, కార్యాలయ సిబ్బందిని బయటకు పోనివ్వకుండా గేటు మూసివేసి పలు ఫైళ్లను స్వాధీన పరుచుకున్నారు. అంతేగాకుండా వారి వద్ద క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి 60,450 రూపాయలు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ చేపడుతున్నట్లు ఎసిబి డిస్పి విజయ్ కుమార్ తెలిపారు. ఎసిబి అధికారుల సోదాలతో జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారుల గుండెల్లో రైల్లు పరిగెట్టాయి.ఎప్పుడు ఏ శాఖలో ఎసిబి సోదాలు జరుపుతుందోనని ఆందోళనకు గురవుతున్నారు.

## నేటి సాక్షి క్రైమ్ రిపోర్టర్ తో పాటు మరో ఇద్దరి పై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన తడిగొప్పుల ప్రశాంత్ డబ్బులు డిమాండ్ చేసిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు గురువారం ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.... వీణవంక మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన సంగ ప్రతాప్ తన పొలం ప్రక్కన గల కుంట నుండి వ్యవసాయ భూమిలో కి మట్టిని తరలిస్తున్న సమయములో కనపర్తి గ్రామానికి చెందిన క్రైమ్ రిపోర్టర్ ప్రశాంత్ తో పాటు అదే గ్రామానికి చెందిన వోడ్నాల కిరణ్, చిలువేరు కుమార స్వామి లు పొలము లోకి మట్టిని తరలిస్తున్నందుకు ప్రశాంత్ ను ఐదు వేల రూపాయలు ఇవ్వాలని లేకపోతే తహశీల్దార్ కార్యాలయానికి ఫోన్ చేస్తాననడముతో ప్రతాప్ ఒప్పుకోకపోవడంతో నేను నేటి సాక్షి క్రైమ్ రిపోర్టర్ ను న్యూస్ పేపర్ లో వేయించి, నీ మీద తప్పుడు కేసులు పెట్టి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని నన్ను బెదిరించి భయభ్రాంతులకు గురిచేశాడని ప్రశాంత్ ఫిర్యాదు మేరకు పై ముగ్గురి పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

# యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా గురువారం రోజు కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో నీ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యా యులచే అవగాహన ర్యాలీతో పాటు మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. ఆనంద్ మాట్లాడుతూడ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు ..డ్రగ్స్ కి నో చెప్పండి.. నేను హానికి గురయ్యే వారిని రక్షి స్తాను.. వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దన్నారు. డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిరోధకంపై అవగాహన పెంచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

**భీమారంలో......** మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష యంగా జిల్లా వ్యాప్తంగా పోలీసుల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.




అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గురువారం రోజున ఉమ్మడి మేడిపల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్ తన సిబ్బంది యుక్తంగా భీమారం మండలంలోని ఈదుల లింగంపేట హై స్కూల్ విద్యార్థులతో కలిసి యాంటీ నార్కోటెక్స్ డ్రగ్స్ మత్తు పదార్థములు, గంజాయి నివారణ గురించి ర్యాలీ చేపట్టారు. యాంటీ నార్కోటెక్స్ డ్రగ్స్ ఆరోగ్యంపై హానికారక ప్రభావాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అతిసార వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

-- హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ హుజురాబాద్ డిప్యూటి ఉప వైద్యాధికారి డాక్టర్ చందు ఆదేశాల మేరకు గురువారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వావిలాల ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలలోని వావిలాల గ్రామంలోని అంగన్ వాడి కేంద్రములలో, ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకి, విద్యార్థులకు అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమము హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున కలుషిత త్రాగు నీరు, అపరి శుభ్రత వాతావరణం వల్ల డయేరియా, ఇతర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింకు మాత్రలను ముందస్తు చర్యలో భాగంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రోగ్రాం వచ్చేనెల 31 వ తేది వరకు జరుగుతుందని, డయేరియా వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి సీజనల్ వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఈ కాలనుగుణ వ్యాధుల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, ఏఎన్ఎం రమ, అంగన్ వాడి టీచర్ హాజరత్, పాఠశాల ఉపాధ్యాయులు శిరీష, ఆశా కార్యకర్త మణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదానికి వంత పాడుతున్న బిజెపి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

అమెరికా సామ్రాజ్యవాదానికి వంత పాడుతున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న ఏకపక్ష దాడులను ఖండించకుండా మౌనం పాటిస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా యుద్ధ విమానాలతో ఇరాన్ పై దాడి చేయడం పశ్చిమాసియా దేశాలలో అగ్రరాజ్య ఆధిపత్యాన్ని చలాయించాలని చూడడం, యుద్ధంతో ప్రజల ప్రాణాలు తీస్తూ, ఆర్థిక అస్థిరతను కల్పిస్తూ, విధ్వంసం సృష్టిస్తూ, మళ్లీ తన వల్లనే ఇరుదేశాలలో శాంతిని కోల్పోనని ట్రంపు చేస్తున్న తప్పుడు ప్రచారానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటని అన్నారు. భారత్, పాకిస్తాన్ దేశాల అంతర్గత విషయాల మధ్యలో కూడా చొరబడి ఇదే రకమైన నీతిని ప్రదర్శించారని ప్రశ్నించారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి, తర్వాత అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు అంతకంటే ఘోరంగా ఎమర్జెన్సీని తలపిస్తూ తన పరిపాలన




సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇందిరా గాంధీ ప్రభుత్వానికి పట్టిన గతే పట్టక తప్పదని అన్నారు. మోడీ ప్రభుత్వం తన అధికారాన్ని కాపాడుకునేందుకు, ప్రశ్నించే గొంతులను నొక్కి వేస్తూ, పత్రికా విలేకరులను, రచయితలను, మేధావులను జైల్లో వేస్తూ, నిర్బంధిస్తూ, ప్రజా పోరాటాలను అణిచివేస్తూ, ప్రకృతి సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కార్పోరేట్ శక్తులకు విదేశీ, స్వదేశీ బడా పెట్టుబడు దారులకు కట్టబెడుతూ, అధికారమే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ బిజెపి పరిపాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు కదిరే రమేష్, రాచపల్లి సారయ్య, శంకర్, రత్నాకర్, చిరంజీవి, రఘు, చాగర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎఫ్ఎస్లో మాదక ద్రవ్యాల అనార్థలపై అవగాహన




**కోరుట్ల, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకొని కోరుట్ల ఎస్ఐ రామచందర్ ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మానవ జీవితాన్ని చిన్న భిన్నం చేస్తున్న గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లి దండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 33కెవి రాజపల్లె సబ్ స్టేషన్ లో నూతన లైన్ ప్రారంభం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**

హుజురాబాద్ డివిజన్ హుజురాబాద్ రూలర్ సెక్షన్ లో గల రాజపల్లి 33/11 కె.వి సబ్ స్టేషన్ లో ఇంటర్ లింకు సిస్టం 33/11 కెవి లైన్లు నూతనంగా ఎస్ఈ మేక రమేష్ ప్రారంభించారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ఈ నూతన లైను ఎంతో ఉపయోగపడుతుందని, ఎక్కడైతే 11 కెవి క్రాస్ లైన్స్‌లో లెన్త్ పోల్స్ ఉన్నాయో వాటిని తొలగించి నూతన పోల్స్ వేసి ఎత్తు పెంచాలని ఆయన సూచించారు. దీని వలన ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని, ఓ అండ్ ఎం స్టాఫ్ కు భద్రత సూచనలు పాటించాలని, తప్పకుండా ఎర్త్ రాడ్స్ వాడాలని, ప్రమాదాలు జరగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ టెక్నికల్ ఉపేందర్, హుజురాబాద్ ఆపరేషన్ డిఈ లక్ష్మారెడ్డి, కన్స్ట్రక్షన్ డిఈ చంద్రమౌళి, జమ్మికుంట ఏడిఈ రాజేందర్, హుజురాబాద్ రూలర్ ఏఈ జనార్ధన్, కన్స్ట్రక్షన్ ఏఈ భోగం రవీందర్, ఏఈ సంతోష్, ఓ అండ్ ఎం లైన్ మెన్ ఐలేష్, కనకయ్య, వెంకటేశ్వర్లు, శరత్ రెడ్డి పాల్గొన్నారు.






# సిపిఐ కోరుట్ల పట్టణ కార్యదర్శి గా ఎండి ముక్రం ఎన్నిక

**కోరుట్ల, ప్రభాతవార్త :**




కార్మిక, కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే పోరాటం చేసే పక్షపాతి ఎండి. ముక్రం సిపిఐ కోరుట్ల పట్టణ కార్యదర్శిగా ఎన్నుకయ్యారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోరుట్ల పట్టణ మహాసభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని 33 వార్డులలో సిపిఐ నీ బలోపేతం చేస్తామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని, బీడీ కార్మికులకు జీవన భృతి 4వేలు ఇవ్వాలన్నారు. బీడి కార్మికులకు కనీస పెన్షన్ రూ. 6వేలు, అర్హులైన పేదవారికి ఆసరా పెన్షన్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలన్నారు. ముందుగా సిపిఐ జిల్లా నేతలు వెన్న సురేష్, చెన్న విశ్వనాథం, మహమ్మద్ మోలానా, సుతారి రాములు, ఎన్నం రాధా, రాడం అశోక్ నేతలు నూతనంగా ఎన్నికైన ఎండి ముక్రం ను సన్మానించారు. ఈ సమావేశంలో నాయకులు మహమ్మద్ అలీ ,తిపర్తి రమేష్ ,రామిల్ల రాంబాబు, సాంబార్ మహేష్ సమీర్ ,అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ నిర్మూలనపై అవగాహనా ర్యాలీ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**




పిఎం జిల్లా పరిషత్ డ్రగ్స్ బాలికల ఉన్నత పాఠశాల కోరుట్లలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలుగు అనర్థములు చర్చించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల గోడలపై వాల్ పెయింటింగ్ పిల్లలు వేసి పలువురిచే అభినందనలు పొందారు. విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రహరీ కమిటీ బాధ్యులు బచ్చువాలా గంగా మోహన్ , బి. సుమలత, నూర్జహాన్, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ . కృష్ణ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

### నీటిని వృధా చేయొద్దు ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 15వ వార్డు ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అమృత్ 2.0 పథకం లో భాగంగా 2 కోట్ల 50 లక్షలతో 15 లక్షల లీటర్ల సామర్థం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ అంతకుముందు ఎన్ సి సి గౌరవ వందనం స్వీకరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ కె ఎన్ ఆర్ కళాశాల ప్రారంభం అయి నేటి తో 60 ఏండ్లు పూర్తి కావడం ఆనందదాయకం.. విద్య శాఖ అనుమతుల కోసం కృషి చేసి,విద్య శాఖ మంత్రి ముఖ్యమంత్రి సంతకం తో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింది.ప్రజల కోసం మంజూరైన నిధుల కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులది.అధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉందని అన్నారు ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయవద్దు,కలుషితం కాకుండా చూడాలి.జగిత్యాల తిప్పన్న పెట్ రహదారి



బ్లాక్ స్పాట్ రోడ్డు కు 16.5 కోట్ల మంజూరు అయ్యాయి.ఈ రహదారిలో వాటర్ పైప్ లైన్ షిఫ్టింగ్ పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది.అధికారులు త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా..వాటర్ ట్యాంక్ నిర్మాణం తో 5వేల కుటుంబాలకు నీటి సదుపాయం కల్పించిన సంతృప్తి కలిగింది..ఒకప్పుడు వెలిగిన డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలనీ ఉపాధ్యాయులను కోరుతున్న..పూర్వ విద్యార్థులు కూడా చొరవ తీసుకోవాలని కోరుతున్నా.మహిళ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి వచ్చింది5 కోట్ల నిధులు మంజూరు కాగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు.డిగ్రీ కళాశాల కు స్థలం ఇచ్చిన భూదాతలు శ్రీ కాసుగంటి నారాయణ రావు విగ్రహ ఏర్పాటుకు స్థానిక నాయకులు,పూర్వ విద్యార్థుల కోరిక మేరకు విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ అశోక్,మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్,అడువల లక్ష్మణ్, ఏ ఓ శ్రీనివాస్, డి ఈ వరుణ్,బద్దం జగన్,కు అనిల్,ప్రభాకర్ రావు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు,నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యానికి ప్రభుత్వ ప్రోత్సాహం

### - సహజ పంట ఉత్పత్తులే లక్ష్యం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

రైతులకు లాభం చేకూర్చేలా ప్రజలకు ఆరోగ్య భద్రతను పెంచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుమ బిగించాయి సాగులో రాసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సిద్ధమైన పంటలను ప్రోత్సహించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అందుకు వ్యవసాయ శాఖ రెండేళ్లపాటు జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించింది సహజ ఉత్పత్తుల వైపు ఆడుగులు పడుతున్నాయి ఇందులో భాగంగా 20 క్లస్టర్లు 2500 ఎకరాలు జిల్లాలోని 72 క్లస్టర్ల నుంచి 20 క్లస్టర్ల ను పథకం పరిధిలోకి తీసుకొవాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది ఒక్కో క్లస్టర్లో 23 గ్రామాలు ఉంటాయి అని ప్రతి క్లస్టర్ నుంచి 125 మంది రైతులను గుర్తించామన్నారు జగిత్యాల జిల్లాలో 2500 మంది రైతులను ప్రకృతి సిద్ధమైన పంటల సాగుకు ఎంపిక చేశారు. ఎల్ ఎన్ ఎఫ్ ఐ శాస్త్రవేత్తలు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ పొందిన సీఆర్పీ లు ఎంపికైన వారికి ప్రకృతి సేద్యం పై శిక్షణ ఇస్తారని జిల్లాలో ఒకే క్లస్టర్ లో 125 ఎకరాలు రెండు నుంచి 2500 ఎకరాల వరకు సాగు చేయించాలని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు ప్రకృతి సేద్యంలో గోవుల పేడ కుడా ముఖ్యం దీన్ని దృష్టిలో ఉంచుకుని గోవులు ఉన్న రైతులకు ఈ పథకం క్రింద ప్రాధాన్యం ఇవ్వనున్నారుపంటల సాగులో రసాయన ఎరువుల వినియోగం ఏటేటా పెరిగిపోతున్నందున ప్రజల ఆరోగ్యం పర్యావరణం దృష్టిలో ఉంచుకొని తక్కువ పెట్టుబడితో ప్రజలకు ఆరోగ్యకరమైన నాణ్యమైన సహజ పంట ఉత్పత్తులను సాధించాలన్నది ప్రభుత్వాల లక్ష్యమని జిల్లాలో జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం అమలుకు కార్యాచరణ ప్రారంభించామని అభ్యుదయ రైతులను ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నామన్నారు రైతులకు జీవాదర వనరుల కేంద్రాలను అందుబాటులోకి తెచ్చి సాగు చేపిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు.

## 180 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభిమాని

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం అంబారీపెట్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభిమాని ఆది వెంకటేష్ 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిస్తే శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 180 కొబ్బరి కాయలు కొడతామని మొక్కగా గురువారం నాడు మొక్కు తీర్చుకున్నాడు 160 మెట్ల మార్గాన 180 కొబ్బరి కాయలు కొట్టిన ప్రత్యేక పూజలు నిర్వహించాడు ఈ కార్యక్రమానికి హాజరైన



జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ అందరి ప్రేమ అభిమానం వల్లే వరుసగా రెండవసారి ఎమ్మెల్యే గా ప్రజలు గెలిపించారని అందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు గోడిసెల గంగాధర్ నారాయణ బక్కన్న తక్కురి మల్లేష్ వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గొల్లపల్లె గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి అనంతరం మొక్కను నాటారు గ్రామంలో మండల పరిషత్ నిధులు 2 లక్షలతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణానికి ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని గ్రామంలో 21 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు సన్న బియ్యం ఆంగ్ల మాధ్యమంతో బోధన వంటి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు వెల్దుర్తి బావాజీ పల్లె రోడ్డు కూడా మంజూరు అయినది త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాష్ మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,సదాశివ రావు,బాల ముకుందం,మాజీ ఎంపిటిసి శంకర్,ఎంపీడీవో రమాదేవి,ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంఈఓ గాయత్రి ఏఈ రాజమల్లయ్య మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు నాయకులు గ్రామస్తులు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్2025 పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ను గౌరవ జగిత్యాల జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్ గారు కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. హరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారనీ చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు.పోటీ ఐదు విభాగాలలో..1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి9వ తరగతి నుండి 12వ తరగతి డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇతరులు / సాధారణ పౌరులుపోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు. ఈకో మిత్ర అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు.హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందనీ, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందనీ, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె రాము ,బి. సి వెల్ఫేర్ అధికారి శ్రీమతి సునీత,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో ఎమ్మార్పీఎస్ జండా గద్దె నిర్మాణానికి భూమి పూజ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామం లో గురువారం రోజున ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మల్యాల జీవన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు దాసరి సతీష్ సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 07న గ్రామ గ్రామాన జండా గద్దలు నిర్మించాలిని కోరారు అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం భారతదేశంలో సామాజానికి సేవ చేయడం కోసమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరో పోరాటానికి శ్రీకారం చుట్టబోతున్నారు తెలిపారు ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువాల లక్ష్మణ్ దుమల రాజేష్ మల్యాల పెద్దిరాజాం కలల లచ్చం నక్క వంశీ ఒడ్డెమ్ శ్రవణ్ దగుల యోగేందర్ నక్క విష్ణు నక్క అభి చందు రిషి తదితరులు పాల్గొన్నారు.



# మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు

**-సిఐ అనిల్ కుమార్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు, వాహనాలు ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ పేర్కొన్నారు.జిల్లాలో రహదారి భద్రతను పెంపొందించడం,ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం లక్ష్యంగా,జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక డ్రైవ్‌లను ముమ్మరం చేసిందని ఇందులో భాగంగా..జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణంలో గురువారం విస్తృత స్థాయి వాహన తనిఖీలు నిర్వహించడం జరిగిందని సిఐ అనిల్ కుమార్ తెలిపారు.ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ..ఈడ్రైవ్‌లో భాగంగా..రహదారి నిబంధనలను ఉల్లంఘిస్తూ 35 మంది మైనర్లు మోటార్ సైకిళ్లను నడుపుతూ పట్టుబడ్డారని,ఇది యువత భద్రత పట్ల జిల్లా పోలీసు శాఖకున్న నిబద్ధతను,నిబంధనల ఉల్లంఘనలపై ఎటువంటి రాజీ పడబోమనే వైఖరిని స్పష్టం చేస్తుందన్నారు.పట్టుబడిన వాహనాలకు తక్షణమే ఈచలాన్ల ద్వారా చట్ట ప్రకారం జరిమానాలు విధించబడ్డాయని,వాహనాలన్నింటినీ మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో డిటైన్ చేయడంతో పాటు,మైనర్లకు వారి తల్లిదండ్రులకు వివరణాత్మక కౌన్సెలింగ్ ఇచ్చిన తదుపరి మాత్రమే వాహనాలను తిరిగి అప్పగించడం జరుగుతుందని తెలిపారు.మైనర్లు వాహనాలు నడపడం వల్ల వారికి,తోటి ప్రయాణికులకు,సాధారణ ప్రజలకు తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నందున కౌన్సిలింగ్‌ను తప్పనిసరి చేశామని అన్నారు. జిల్లా పోలీసు శాఖ తల్లిదండ్రులకు తీవ్ర హెచ్చరిక జారీ చేసిందని.. భవిష్యత్తులో ఎవరైనా తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలను వాహనాలు నడపడానికి అనుమతిస్తే,వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని,మోటార్ వాహనాల చట్టం ప్రకారం,మైనర్లు వాహనం నడిపినప్పుడు సంభవించే ప్రమాదాలకు తల్లిదండ్రులే బాధ్యులవుతారని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా,సరైన పత్రాలు లేకుండా, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.రహదారిప్రమాదాలను నివారించడానికి, రహదారి భద్రతను పెంపొందించడానికి తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా వారి భవిష్యత్తును కాపాడాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోందన్నారుఈకార్యక్రమంలో మెటుపల్లి,మల్లాపూర్ ఎస్.ఐ లు కిరణ్ కుమార్,రాజు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## భువన్ సర్వే ఆధారంగా పన్నుల నిర్ణయం

**-మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో భువన్ సర్వే ఆధారంగా ఇంటి పన్నులు నిర్ణయించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పట్టణంలో ఒక మార్పు అభివృద్ధికి మలుపు100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాలతో భువన్ సర్వే నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..పట్టణంలో భువన్ సర్వే నిర్వహిస్తున్నామని,భువన్ సర్వే అనగా ప్రస్తుతం ఉన్న ఇంటి కొలతల ఆధారంగా ఇంటి పన్ను విధించడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగా ఇళ్ల కొలతలు మున్సిపల్ సిబ్బంది తీయడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ అక్షయ్ కుమార్,వార్డు ఆఫీసర్ నిఖిల్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,ఎండి నిజాం,ధర్మేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



ప్రతి ఇంటికి సంక్షేమ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు.పేదవారికి రోటి,మకాన్ అని మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ నినాదించి పేద ప్రజలకు ఉచితంగా బియ్యాన్ని అందించి,ఇండ్లను నిర్మించి ఇచ్చిందని ఇందిరాగాంధీ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ పేరుతో ఇండ్లను మంజూరు చేస్తుందని. పేదవారికి ఇండ్లు నిర్మించే ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పట్టణ అధ్యక్షుడు లింగం అన్నారు. పట్టణంలో గురువారం 17 వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం మండల అధ్యక్షులు అంజి రెడ్డి,వార్డ్ అధికారులు,దుర్గం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాల లో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్లు ఇందిరమ్మ కాలనీలో పోచమ్మ బోనాల జాతర కార్యక్రమానికి హాజరై శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ .ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు జాన్,చేట్పల్లి సుధాకర్,అంకం సతీష్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, శరత్ రావు,ప్రవీణ్ రావు,కాలనీ అధ్యక్షులు స్వామి, కలీల్,విజయ, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## కచ్చితమైన భూరికార్డులను రూపొందించడమే లక్ష్యం

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



ఖచ్చితమైన భూ రికార్డులు రూపొందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుఇందుకోసం 5 వేల లైసెన్స్ డ్ సర్వేయర్ల పోస్టులు భర్తీ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం.భూతగాదలు లేని రాష్ట్రం గా,కచ్చితమైన భూ పటం అమలు కు సర్కార్ నిర్ణయం.2 నెలల కాలవ్యవధి తో 250 మంది సర్వేయర్ల శిక్షణ కేంద్రాన్ని జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల లో సందర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సర్వే ఇన్స్పెక్టర్ ,ప్రిన్సిపాల్ దేవ రావు,మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్,ప్రిన్సిపాల్ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ జిల్లా యూనియన్ కమిటీ నియామకం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త :



జిల్లాలోని ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ జగిత్యాల జిల్లా యూనియన్ కమిటీ నియామకం కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఈ జిల్లా కమిటీ నియామకంలో అధ్యక్షురాలు మమత , ఉపాధ్యక్షురాలు శైలజ, కార్యదర్శి రాజశ్రీ, సంయుక్త కార్యదర్శి రాధిక, కోశాధికారి పవిత్ర, ప్రోగ్రాం ఆర్గనైజర్స్ లత, ఉమా, సహాయ కోశాధికారి భాగ్యలక్ష్మి, ఈసీ మెంబర్స్ సుధారాణి, కుసుమ, షమీం సుల్తానా, స్వరూపారాణి, ప్రతిభ లను జగిత్యాల జిల్లా యూనియన్ మెంబర్స్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా అసోసియేషన్ సభ్యులు డి డబ్ల్యూ ఓ ,పి డి నరేషను కలిసినారు. అనంతరం డి డబ్ల్యూ ఓ నరేష్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని అన్ని మండలాల గ్రేడ్ వన్ గ్రేడ్ 2 సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను భలోపేతం చేయాలి

**-రాష్ట్ర సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ భారతి**

మల్లాపూర్,ప్రభాతవార్త:

మహిళా సంఘాలను సామాజికంగా ఆర్థికంగా భలోపేతం చేయాలని సెర్ప్ రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ భారతి అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో గురువారం రోజున నూతనంగా ఎన్నికైన



గ్రామసంఘాల పదాధికారులు అధ్యక్షురాలు, కార్యదర్శి మరియు కోశాధికారి గార్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని గ్రామసంఘం పదాధికారులకు విధులు, భాధ్యతలపై అవగాహన కల్పించారు. మహిళా సంఘాల కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. గ్రామీణ మహిళలకు ఆదాయభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఆర్థిక సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యం. దేవరాజ్ జిల్లా ఏ. పి.యం. రమ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, సమాఖ్య అధ్యక్షురాలు తేజశ్రీ, సత్తమ్మ,సి.సి.లు రమేష్, లక్ష్మీ మ్రరాజం, రాజు, స్రవంతి ఆయా గ్రామ సంఘాల పదాధికారులు పాల్గొన్నారు.

## లాసెట్ లో ఉత్తమ ర్యాంకర్లను సన్మానించిన టిపిటిఎల్ఎఫ ప్రెసిడెంట్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

బుధవారం ప్రకటించిన టిజి లాసెట్ 2025 ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంట్రన్స్ ఫలితాలలో జమ్మికుంట ప్రాంతానికి చెందిన గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్, స్రవంతి కాలేజ్ లెక్చరర్ అన్నెబోయిన రాజేందర్ లు ఉత్తమ ర్యాంక్ లు సాధించినందుకు గాను గురువారం టిపిటిఎల్ఎఫ ప్రెసిడెంట్ ఎంఏ రహమాన్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రహమాన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉత్తమ లాయర్లుగా ఎదిగి పేద, మధ్య తరగతి ప్రజలకి తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, మమత, శ్రీవాణి, శ్రీలత, రేణుక, అనూష, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## పర్మిషన్ల పేరిట అడ్డగోలు దండుకోలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ముగిసిన పంచాయితీ పాలకవర్గ పదవీకాల అనంతరం పంచాయతీ పాలన పనితీరుపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శులదే పెత్తనమైంది. వసూళ్లు బారెడు పంచాయతీ ఖజానాకు చెల్లించేది మూరెడు అన్న చాందంగా ఉంది గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ దుస్థితి. స్థానిక పంచాయతీ పరిధిలో ఇండ్ల పర్మిషన్లు, ఖాళీ స్థలాలకు నంబర్ కేటాయింపు, సంబంధం లేని వ్యక్తులపై మోటేషన్ల పేరిట పంచాయతీ సిబ్బంది అడ్డగోలు దండుకుంటున్నారు. ఇంటి పర్మిషన్ పేరిట గృహ నిర్మాణ యజమానుల వద్ద భారీగా వసూళ్లు చేసి నామ్ కే వస్తే పంచాయతీకి రుసుము చెల్లించి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. పర్మిషన్ పేరిట డబ్బులు వసూళ్లు చేసింది ఒక రకమైతే, సంబంధిత గృహ నిర్మాణ యజమానులకు మరో రకంగా రసీదులు ఇస్తున్నారు. పంచాయతీకి సంబంధించి వసూళ్లైన ప్రతి పైసా ట్రెజరీలో జమ చేసి, ఖర్చు పెట్టాల్సిన డబ్బులు ట్రెజరీ ద్వారా డ్రా చేసి ఖర్చు పెట్టాల్సిఉండగా ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా జరుగుతున్నాయి. పంచాయతీకి సంబంధించి పెద్ద మొత్తం డబ్బులు ఎలాంటి జమ చేయకుండానే దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ఏ చిన్న పనికై పంచాయతీ కార్యాలయానికి వెళ్లిన కాలయాపన చేయడం తప్ప పనులు



మాత్రం జరగడం లేదు. పంచాయతీలో అనధికారికంగా ఒక వ్యక్తిని పెట్టుకుని ప్రతి పనికి వసూళ్లకు పాల్పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, పంచాయతీ కార్యదర్శి పని తీరుపై ఇటీవల పంచాయతీ సిబ్బంది ఒక్కరు నేరుగా జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, వసూళ్ల పర్వం పై కలెక్టర్ దృష్టి వరకు వెళ్లడం పంచాయతీలో జరుగుతున్న అవినీతి అంతా ఇంతా కాదన్నట్లుగా తెలుస్తుంది. పంచాయతీ పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచవలసిన మండల స్థాయి అధికారులు మినకుండడం కార్యదర్శి తన ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు పంచాయతీలో నెలకొన్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపిన పక్షంలో నిజ నిజాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి.

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

:రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. గురువారం గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామం లో పంట పెట్టుబడి సహాయంలో బాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీ రాభిషేకం నిర్వహించి రైతు భరోసా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష ్యమన్నారు. రైతులు పండించే



ప్రతి గుంట భూమికి ప్రభుత్వం రైతు భరోసా కల్పిస్తుందన్నారు. తొమ్మిది రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా గా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ కె దక్కుతుందన్నారు. రైతుల దీవెనలు ఎల్లవేళలా ప్రభుత్వంపై ఉండాలన్నారు. ఆయన అన్నారు, కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల పార్టీ నాయకులు రైతులు తదితరులు

## ఎమ్మార్వో సార్ మా రహదారి సమస్య పరిష్కరించండి

*,వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండలంలోని లాల్సింగ్ నాయక్ తండా గ్రామంలో భూక్య మోహన్ ఇంటి దగ్గరి కల్వర్ట్ నుండి అడవి పదిర సబ్‌స్టేషన్ వరకూ రైతులు నడవడానికి 12 ఫీట్ల రహదారి గత కొంత కాలం నుండి పంట పొలాలకు రైతులు నడవడానికి ఉన్నాది కానీ ప్రస్తుతం లాల్సింగ్ తండా కల్వర్ట్ వద్ద మనుష్యులు నడవడానికి కూడా త్రోవ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతు భూక్య మోహన్ అంటున్నారు ఇట్టి రహదారి విషయాన్నీ మండల ఎమ్మార్వో కు ఆర్ ఐ కి వివరించడం జరిగిందని అయినప్పటికీ రైతుల త్రోవ సమస్య పరిస్కారం కాలేదని, కల్వర్ట్ వద్ద త్రోవ



పరిస్కారం ఐతే రైతులు వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఉపయోగ కరంగా ఉంటుందని రైతు భూక్య మోహన్ రెవిన్యూ అధికారులను కోరుతున్నారు త్రోవ పక్కన భూమి ఉన్న రైతులు రహదారి కొరకు సహకరించాలని కోరారు కావున రెవిన్యూ అధికారులు ఇట్టి సమస్యను పరిస్కారం చేసి రైతులకు సహాయం చేయాలనీ అంటున్నారు

## డ్రగ్స్ కు దూరంగా ఉండాలి ఉన్నత స్థానాలకు ఎదగాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షి ంచారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, విద్యార్థులు, పోలీస్ అధికారులతో కలిసి గురువారం సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. గంజాయి రహిత సమాజం మనందరిబాధ్యత , ఆరోగ్యమే అసలైన సంపద వంటి ప్లకార్డ్స్, నినాదాలు చేశారు. డ్రగ్స్,గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలు, యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి!! పక్కా ప్రణాళిక ప్రకారం చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. డ్రగ్స్ ను వినియోగించి సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రాను రాను ఆరోగ్యం!! క్షీ ణిస్తుందని వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన ఉండి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా విక్రయించినా తరలించనా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజంతో మన రాష్ట్రం అలాగే దేశం ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారాలని ఆకాంక్షి ంచారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన ఇతర పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, పతకాలను కలెక్టర్, ఎస్పి తదితరులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఫంక్షన్ హాల్ ఆవరణలో వివిధ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు. విద్యార్థులు గీసిన చిత్రాలు తయారు చేసిన పెయింటింగ్ లను చూసి కలెక్టర్, ఎస్పీ వారిని అభినందించారు. అలాగే!! యాంటీ డ్రగ్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై కలెక్టర్, ఎస్పీ, అధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ంరాజం, సి.ఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, నతేష్,మధుకర్, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వనమహోత్సవ కార్యక్రమంపై సమీక్ష సమావేశం

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



వీర్ణపల్లి రైతు వేదికలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల మేట్లు,క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు సాంకేతిక సహాయకులకు ఉపాధి హామీ పనుల వనమహోత్సవ కార్యక్రమం సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పై యం.పి.డి. ఓ వాజీద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమం లో ఏ. పి. ఓ, ఏ. పి.యం,సి.సి లు, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు , మేట్లుపాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ మంచి నీళ్ల బాటిల్లు వితరణ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని పెద్ద లింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ ఓలాద్రి రాజమహేందర్ రెడ్డి స్టీలు మంచి నీళ్ల బాటిల్లను గురువారం అందించారు.పాఠశాలలో ప్లాస్టిక్ వాడకం నివారణకే దాదాపు 25 వేల రూపాయలు ఖర్చుతో విద్యార్థులందరికీ అందించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ రోజురోజుకీ మానవ జీవితాలని వినాశనం చేస్తుందని,క్యాన్సర్ మహమ్మారికి రోజురోజుకీ ఎందరో బలవుతున్నారని సూచించారు.ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి పర్యావరణాన్ని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి,గొల్ల మల్లారెడ్డి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొమ్ము రమేష్,రొండ్ల జగన్ మోహన్ రెడ్డి,మంద పద్మ లత, కొండ రమేష్,సూరంపల్లి శ్రీనివాస్ గారు అలుగొండ ఉమా రాణి,జోగుల పూర్ణిమ, సాంద్రకారి రాజు,చిలుక రోజా,కుర్ర అంజలి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిత్ర లేఖనములో విద్యార్థుల ప్రతిభ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలలో గోకులకొండ హారిక ప్రథమ, కేరళ మాడల్ పాఠశాలలో చదువుతున్న సాయి శరణ్య ద్వితీయ స్థానంలో నిలిచింది.జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే చేతుల మీదుగా అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా హారికకు, శరణ్యకు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ తో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

# మాదకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమరవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో గురువారం 2 కిలోమీటర్ల మేర ర్యాలీని నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి ప్రారంభించగా కలెక్టరేట్ నుండి ప్రారంభమై, ప్రతిమ మల్టీప్లెక్స్ జంక్షన్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఉన్నత అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్లు,



పోలీసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం, కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ సెంటర్లో "సే నో టు డ్రగ్ సే ఎస్ టు లైఫ్" అనే నినాదంతో ఒక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ విద్యార్థి దశలో వివిధ కారణాల వల్ల ఒత్తిడికి లోనై, చెడు స్నేహాల వలన మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానసికంగా మరియు శారీరకంగా తీవ్రంగానష్టపోతారని, కొన్ని సందర్భాల్లో జీవితాలను సైతం కోల్పోతారని తెలిపారు. దీని నిర్మూలనకు విద్యార్థి దశలోనే మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై, డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడదామని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తో పాటు ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు,అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీలు వెంకట స్వామి (టౌన్), విజయ్ కుమార్ (సీసీఆర్బి), ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**గోదావరిఖని ఎసిపి మడత రమేష్**

**మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో

(గోదావరిఖని క్రైం),ప్రభాతవార్త:

ప్రజలందరూ పోలీసులకు సహకరించి మాదకద్రవ్యాల నిర్మూలనకు భాగస్వామ్యం కావాలని గోదావరిఖని ఎసిపి మడత రమేష్ కోరారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో గోదావరిఖనిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎసిపి మడత రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి గంజాయి, డ్రగ్స్



వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేశారు. గాంధీ చౌక్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీగా ప్రకటించిందని అన్నారు. అందులో భాగంగా రామగుండం సిపి అంబర్ కిషోర్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు, విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని తెలిపారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడే ఐ యామ్ యాంటీ డ్రగ్ సోల్జర్ అంటూ పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఫొటో పాయింట్ వద్ద ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ఐలు రమేష్, భూమేష్, ప్రిన్సిపల్స్, టీచర్లు, 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖిల భారత సమ్మెను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



జులై 9న జరుగు అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్‌టియుసి) వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, జనరల్ సెక్రెటరీ మని రామ్ సింగ్ పిలుపునిచ్చారు. గోదావరిఖనిలో గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో సమ్మె జరుగనుందని, కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ముదిగంటి దామోదర్ రెడ్డి, సల్ల రవీందర్, పెగడపల్లి రాజనర్సు, కొండి శ్రీనివాస్, సుందిళ్ల స్వామి తదితరులున్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తేలుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ర్యాలీ తీయడం జరిగింది. ఫ్లకార్డ్ ల ప్రదర్శన, పోస్టర్ ప్రదర్శన చేయడం,మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదని రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత మద్యపానం, ధూమపానం,మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని తెలియజేశారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ ప్రాముఖ్యతను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఓదెలలో మాదక ద్రవ్యాల నిర్మూలన ర్యాలీ

**మాదక ద్రవ్యాల నిర్మూలనకు కలిసి రావాలి.ఎస్సై రమేష్**

ఓదెల ,ప్రభాతవార్త:



మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజం కలిసి రావాలని "ఇది ఒక వ్యక్తిని చంపడమే కాదు, సమాజంలోని అన్ని రకాల సమస్యలకు దారితీస్తుంది. డ్రగ్కు నో చెప్పడంలో యువత అప్రమత్తంగా ఉండాలి అందరూ బాధ్యతగా ఉండాలి" అని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా గురువారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంలో సే నో టు డ్రగ్స్ అనే నినాదం తో ఓదెల మోడల్ స్కూల్, హై స్కూల్, కస్తూర్బా విద్యార్థులతో కలిసి పోత్కపల్లి ఎస్సై ర్యాలీ నిర్వహించారు మండల కేంద్రంలో ప్రధాన రహదారుల వెంట విద్యార్థుల తో కలిసి ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు ప్రతిజ్ఞ చేయించినారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించడం సమాజం యొక్క ప్రధాన బాధ్యత అని చుట్టూ జరుగుతున్న అనైతిక కార్యకలాపాల గురించి వారిలో అవగాహన పెంచాలని డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రభావం ఇప్పుడు పల్లెప్రాంతాలకూ విస్తరించిందనీ,వీటి నుంచి యువతను కాపాడుకోవాలి" అని తెలిపారు గంజాయి వంటి మాదకద్రవ్యాలు రవాణాకు సులభ మార్గాలనీ, విద్యార్థులు, యువత వీటికి బలవుతున్నారనీ,మత్తులో ఉన్న వ్యక్తి తన చర్యల్ని గుర్తించలేని స్థితికి చేరతాడనీ,ఈ అలవాటు అనేక ఆరోగ్య సమస్యలతో పాటు నేరపూరిత జీవితానికి దారితీస్తుందని అన్నారు. అంతేకాకుండా సరదా కోసం అయినా డ్రగ్స్ వైపు అడుగు వేయకండనీ,ఇవి కేవలం వ్యక్తిని కాదు, కుటుంబాన్నీ నాశనం చేస్తాయనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల విద్యాధికారి వై. రమేష్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన ప్రాఫిట్ షూ కంపెనీ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



పదవతరగతిలో ప్రతిభ కనబరిచిన కరీంనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రాఫిట్ షూ కంపెని కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. నగర మాజీ మేయర్ వై సునీల్ రావు విద్యార్థులను సత్కరించి జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దం రష్మిత,ముత్తోజు అక్షర తేజ, అగ్గోజు రాంచరణ్ లు పదవతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించడం ప్రశంశనీయమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ప్రతిభ చాటేలా ఈ కార్యక్రమం వారిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాఫిట్ షూ కంపెని కరీంనగర్ మేనేజర్ గంగాధర ప్రభాకర్, సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## ఎనర్జీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ మిట్టల్‌ను కలిసి ఎమ్మెల్యేలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నూతనంగా ఎనర్జీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ మిట్టల్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో విద్యుత్ రంగ అభివృద్ధి, అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల పురోగతిపై వినతులు, అభిప్రాయాలను పంచుకున్నారు.

## ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి కరుణాకర్‌తో కలిసి ఐటిఐ గ్రౌండ్స్ నుంచి నందన గార్డెన్స్ వరకు నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షిత్తులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షిత్తులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని,దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణా, జిల్లా సంక్షేమ అధికారి పి.వేణు గోపాల్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, రంగారావు, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జీవితాన్ని చీకట్లో ముగించద్దు : కలెక్టర్ పమేలా సత్పతి

మత్తు పదార్థాలకు బానిస కావద్దు
లక్ష్యాన్ని ఉద్దేశించుకుని ముందుకు సాగాలి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





మత్తు పదార్థాలకు బానిసలు మారి జీవితాన్ని చీకటి గదిలో ముగించవద్దని, యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళలు,పిల్లలు,వికలాంగులు,వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ వైద్య,ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తున్న కొంత మంది విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడడం బాధాకరమన్నారు.కష్టపడి చదివి, ఎంతో మందితో పోటీపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని,మంచి భవిష్యత్తు ఉన్న అలాంటి విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడటం శోచనీయమని అన్నారు.జీవితంలో ఎన్నో సమస్యలు, ఒడిదుడుకులు వస్తాయని, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం కూడా ఉంటుందన్నారు. డ్రగ్స్ బారిన పడటం వారి జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. ఒకసారి మత్తు బారిన పడినవారు బయటపడడం తేలికైన విషయం కాదని, జీవితాన్ని నాశనం చేసే వరకు వదలదని అన్నారు. చెడు వ్యసనాలను, చెడు మార్గాలు చూపే స్నేహితులను తక్షణమే వదిలేయాలని సూచించారు. మంచి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సంతోషాన్ని పొందాలని సూచించారు.ధ్యానం, యోగా వంటివి అలవర్చుకోవాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిరోధానికి డ్రగ్ డిటెక్షన్ కిట్లను ఉపయోగించి తనిఖీలు చేస్తున్నామన్నారు.డ్రగ్స్ తీసుకున్నట్టు తెలిస్తే చట్టప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కళాశాల స్థాయిలో విద్యార్థులు ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉందన్నారు.మత్తు పదార్థాలకు అలవాటైన వారిలో మనసు, శరీరం ఆజ్ఞలో ఉండవని అన్నారు.తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని పిల్లలను కాలేజీలకు పంపిస్తున్నారని,వారి ఆశలు వమ్ము చేయవద్దని తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు మత్తుకు బానిస అవడం దారుణమైన విషయమని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై డి. ఎల్. ఎస్. ఏ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ ఇండియాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ అన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మాఫియాను ఉక్కు పాదంతో అణిచి వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నివారణకు అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం డ్రగ్స్ నిరోధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ నిరోధంపై నిర్వహించిన పెయింటింగ్స్ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సి.డబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఎన్. వై. కే కోఆర్డినేటర్ రాంబాబు, వైస్ ప్రిన్సిపల్ చేతన్ శర్మ, నషా ముక్త్ భారత్ కమిటీ మెంబర్ కేశవరెడ్డి, సూపరింటెండెంట్ వీరారెడ్డి పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## మంత్రుల పర్యటన విజయవంతం చెయ్యండి

మార్కెట్ కమిటీ చైర్మన్,కంది తిరుపతి రెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త:



నేడు హుస్నాబాద్ నియోజకవర్గం లో పర్యటించనున్న మంత్రులు అయిన పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావుల పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు చిగురుమామిడి మండలం నుండి వందలాది సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి రావాలని మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రం లో గురువారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల ప్రత్యేక సమావేశం లో తిరుపతి రెడ్డి మాట్లాడుతూ 77.20 కోట్ల రూపాయలతో కొత్తపల్లి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచుటకు (ప్యాకేజి 02)శంకుస్థాపన చేస్తారని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు క్రమ క్రమంగా నెరవేర్చి ప్రజా పాలన అందిస్తూ దేశం లోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానం లో నిలబెట్టి మరో పదేళ్ల అధికారం లో కాంగ్రేస్ ప్రభుత్వం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశం లో నాయకులు గీకురు రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఒరుగంటి భారతి, పూల లచ్చిరెడ్డి,కుతుబుద్దీన్, పుదరి వేణు గోపాల్, మార్క రాజ్ కుమార్, బోయిని వేణు గోపాల్, షాబుద్దీన్, పశ్చిమట్ల జగన్, కానవేణి శివ కుమార్, కవ్వంపల్లి సంజీవ్, లక్ష్మణ్, మల్లారెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



ఫుట్బాల్ విశ్వ క్రీడని, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకత కల్గిన క్రీడగా ఖ్యాతిచెందినదని ముఖ్యంగా ఈ క్రీడలో పాల్గొనడానికి యువకులు, విద్యార్థులు ఆసక్తి చూపుతారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫుట్బాల్ అతి పురాతనమైన క్రీడా అని,ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు.విద్యార్థుల్లో విశ్వాసం నింపడానికి, క్రీడల పట్ల దృష్టి మళ్లించడానికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచేత శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం గ్రామంలో గల ఫుట్బాల్ మైదానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్ జిల్లా బాలుర ఫుట్బాల్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె. రిషిరెడ్డి 9వ తరగతి, జి. హేమంత్ జాదవ్ 10వ తరగతి, సబ్ జూనియర్ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా నిజామాబాద్లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా హర్షదాయకమన్నారు. విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి రాష్ట్ర స్థాయిలోను అఖండ విజయాలను నమోదు చేసి జాతీయ స్థాయిలోను ప్రతిభ చాటి విజయం సాధించాలని ముందస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి కమాండింగ్ అధికారిని సత్కరించిన పారమిత

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ పారమిత పాఠశాలలోని ఎన్.సి.సి విభాగాన్ని 9వ తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎ. కె. జయంత, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్ లను సత్కరించామని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. పారమిత పాఠశాలలోని ఎన్.సి.సి విభాగం 4 సంవత్సరాల పాటు వివిధ దశలుగా అభివృద్ధి చెందినక్రమాన్ని, ఎన్ సీసీ కార్యక్రమాలను నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాలను చేపట్టే విధానాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల ఎన్.సి.సి విభాగానికి సలహాలు సూచనలు ఇచ్చిన లెఫ్టినెంట్ కల్నల్ ఎ. కె. జయంతను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోద రావు, ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్త శ్రీనాథ్, ఎన్.సి.సి. (ఎ.ఎన్.ఒ) బి. ప్రశాంత్,ఎక్సర్వీస్‌మెన్ రమేశ్ లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణ పై ప్రతిజ్ఞ

గ్ణంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారం డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రిన్సి పాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం లో భాగంగా ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాల కు దూరంగా ఉండాలని కోరారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడిన పక్షంలో టోల్ ఫ్రీ 1908 కు కాల్ చేసి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, ఆదివిష్ణు, బిక్ష మయ్య, మనోహర్, సుచరణ్, శైలజ, భార్గవిలతోపాటు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల మానవహారం

చిగురుమామిడి,ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థులచే మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం రోజున ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల నుండి ముల్కనూర్ బస్టాండ్ వరకు ర్యాలీ గా వెళ్లి మానవహారంగా ఏర్పడి మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను తెలుపుతూ పాటలు, నాటికల ద్వారా అవగాహనను కల్పిస్తూ ప్రజలలో చైతన్యాన్ని కలిగించారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు లోను కాకుండా పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యవంతమైన పౌరులుగా రూపుదిద్దుకోవాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో సురేందర్ పిజిటి ఎకనామిక్స్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు పోలీసు విభాగం నుండి అరవింద్, రఘురాం రాజన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెత్తను రీ సైకిల్ చేసి విద్యార్థులు వస్తువులను తయారు చేయడం భేష్

## మున్సిపల్ కమీషనర్ అయాజ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** చెత్త.. చెత్త కాదు.. చెత్తను రెడ్యూస్ చేయండి అంటూ మున్సిపల్ వాహనాలలో ప్రజలకు తెలిసేలా చెప్పడంతో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అది గమనించి చెత్త నుండి వస్తువులను తయారు చేయడం అందరిని ఆకట్టుకున్నాయని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మార్పు అభివృద్ధి వైపు అనే అంశంతో 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థినీ, విద్యార్థులు చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరిని ఆకట్టుకున్నాయని అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ చెత్తను ప్రజలు ఆరుబయట వేయకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెత్తను ఏ విధంగా రీ సైకిల్ చేయవచ్చో.. చేసి చూపించడం భేష్ అని ఆయన అన్నారు. మార్పు మన నుండి మొదలు కావాలని.. ఆ మార్పు అభివృద్ధికి ముందడుగు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సుమారు 45మంది విద్యార్థులు చెత్తతో వస్తువులను తాయరు చేయగా అందులో మంచి ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు బ్యాగులను బహుకరించారు. మిగిలిన విద్యార్థులకు పెన్నులను బహుకరించినట్లు ఆయన తెలిపారు. ఈ మార్పు మనందరిలో రావాలని, చెత్తను రెడ్యూస్, రీయూస్, రీ సైకిల్ చేయవచ్చన్నారు. పట్టణంలోని



ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటికి వచ్చే మున్సిపల్ వాహనాలకు తడి చెత్త, పొడిచెత్తను వేరు వేరుగా చేసి అందించాలన్నారు. పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో చెత్తను రోడ్లపై వేసిన ప్రాంతాన్ని శుభ్రం చేసి, మున్సిపల్ కార్మికులచే ముగ్గులు వేసి, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్గా ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది ఉస్మాన్ పాషా, మున్సిపల్ జవాన్లు, పారిశుద్య కార్మికులు పలువురు ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

# రాచపల్లి చెరువు శిఖం భూములు కబ్జా అవుతున్న పట్టించుకోని.. రెవెన్యూ అధికారులు

## తహసిల్దార్కు రైతుల ఫిర్యాదు..



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల పరిధిలోని రాచపల్లి గ్రామంలోని పెద్ద చెరువు శిఖం భూములను గ్రామంలోని కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ రెవెన్యూ శాఖ నిబంధనలకు విరుద్ధంగా చెరువు భూమి సర్వే నెంబర్ 645లో 125.33 గుంటల భూమి ఉంది. ఈ చెరువు కింద సన్న, చిన్నకారు రైతులకు సుమారు 200 ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు ఇప్పటికి 10-15 ఎకరాల భూమిని కబ్జా చేసి దున్నుకుంటున్నారని, ఎన్ని సార్లు రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్న ఎవరు పట్టించుకోవడం లేదని, తక్షణమే రాచపల్లి గ్రామంలోని పెద్ద చెరువు శిఖం భూములను రక్షించాలని, భూ కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం రాచపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఇల్లందకుంట తహసిల్దార్ రాణికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసారు. చెరువును నమ్ముకుని జీవిస్తున్న చిన్న, సన్నకారు రైతులు చెరువులో చేపలు పెంచుకునే మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, పెద్ద చెరువు భూమిని కాపాడాలని తహసిల్దార్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఎస్పిఎ రాష్ట్ర కార్యదర్శి..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సమక్షంలో రాష్ట్ర స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి పాతకాల సదానందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం సదానందంకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ప్రణవ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం విద్యావ్యవస్థపై నమ్మకం కలిగేలా కృషి చేస్తుందని, విద్యావ్యవస్థ బలోపేతానికి మరింత కృషి చేస్తామని ప్రణవ్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు (ఆరు గ్యారెంటీలు) అమలు చేస్తున్న ప్రభుత్వం ఆయన అన్నారు. రీల్స్, సెంటిమెంట్ ఎమ్మెల్యేను నియోజకవర్గ ప్రజలు నమ్మడంలేదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ జెండా ఎగురడం ఖాయమని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్, దేశిని కోటి, తిరుపతిరెడ్డి, పాతకాల అనిల్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామంలో కాంగ్రెస్ యువజన నాయకుడు జగన్ తండ్రి ఇటీవల మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదే విధంగా పెద్దంపల్లి గ్రామంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు ఎల్ల రాజు అత్తమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల కుటుంబాలకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, సుంకరి రమేష్, గూడెం సారంగపాణి, పొనగంటి మల్లయ్య, ఎక్కేటి సంజీవరెడ్డి, రాచపల్లి సదయ్య, తిరుపతి రెడ్డి, పోశెట్టి రాజు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ లో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిఐ హరికృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంజెపి బాయ్స్ హైస్కూల్ నుంచి బస్ స్టేషన్ వరకు సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులతో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా కు వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు.



అనంతరం సిఐ హరికృష్ణ మాట్లాడుతూ... సమాజ మార్పులోను, నవ సమాజ నిర్మాణంలోను యువత భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా డ్రగ్స్ ను అరికట్టేందుకు పోలీసులకు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మత్తు అనే మహమ్మారికి యువత బానిసలుగా మారవద్దని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా పై ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ 100, 1908 ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ ర్యాలీలో సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది, ఎంజెపి బాయ్స్ హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై వ్యాస రచనలో లక్ష్మి ప్రసన్నకు ప్రథమ బహుమతి

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*




అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలకు నిర్వహించిన మండల స్థాయి వ్యాస రచన పోటీలో హుజురాబాద్ జిల్లా పరిషత్ సెకండరి బాలికల పాఠశాల విద్యార్థిని లక్ష్మి ప్రసన్నకు ప్రథమ బహుమతి లభించింది. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమీషనర్ గౌస్ అలాంల నుండి ప్రసన్న బహుమతి అందుకుంది. ప్రసన్నకు బహుమతి రావడం పట్ల పాఠశాల హెచ్ఎం తిరుమల, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# మేదరి విద్యార్థులకు, పదవి విరమణ పొందిన మేదరి బంధువులకు ఘన సన్మానం

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



ఇటీవల ఉద్యోగాలో చేరిన, పదవి విరమణ పొందిన మేదరి బంధువులకు, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈ నెల 29వ తేదిన కరీంనగర్ జిల్లా రేకుర్తిలోని సంఘ భవనంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మేదరి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మదిర రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని మేదరి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. జిల్లా మేదరి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదోవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసి అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రత్యేకంగా ఈ అవార్డులు అందించనున్నట్లు రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలపరెడ్డి లచ్చయ్య, రాష్ట్ర ఉపాధ్యాక్షులు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏకుల రాజునర్సు, కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు ఏకుల రమేష్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలి

## రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: యువత మత్తుపదార్థాలకు బానిసలుగా మారద్దు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా వ్యతిరేకదినం సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందని, ఈ ప్రమాదం బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని, క్షణికావేశంలో తాత్కాలిక ఆనందాల కోసం కొంతమంది వలన మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లయితే భవిష్యత్తు జీవితం నాశనం అయిపోతుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రస్తుత విద్యార్థులు, యువత నాయకులు భవిష్యత్తు తరాల వారు మీరు చేసే పనులను బట్టి మిమ్మల్ని వారు ఆదర్శంగా తీసుకుంటారని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి మీ లక్ష్యం కోసం ప్రయత్నం చేసినప్పుడు మీరు సాధించాల్సిన, అనుకున్న స్థాయి తప్పకుండా వస్తుందన్నారు. కొంతమంది ఉన్నత స్థానంలో ఉన్నటువంటి ఇన్స్టిట్యూట్లలోని యువత విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తుపదార్థాలను అలవాటు చేస్తు ఉంటారని, ఇలాంటిగొప్ప ఇన్స్టిట్యూషన్లు చదివిన విద్యార్థులు యువతే చెడు అలవాట్లకు బానిసలుగా మారారనే విషయం సమాజంలోకి వెళ్తే మిగతావారు కూడా చెడు వ్యసనాలకు అలవాటు పడతారని, చెడుకు ఆకర్షితులు అవతారనే ఉద్దేశ్యంతో టార్గెట్ చేస్తారని, అందువలన ఇలాంటి మంచి ఇన్స్టిట్యూషన్లు చదివిన విద్యార్థులకు మత్తుపదార్థాల వలన కలుగు నష్టాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సమాజంలో బాధ్యత గల పౌరుడిగా ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందని, మీకు ఎలాంటి చెడు అలవాట్లు లేక పోయిన మీ చుట్టుపక్కల వారు, మీ బంధువులు, అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని, వారిని మానిపించే ప్రయత్నం చేయాలని, వారిలో మార్పు రాలేదు అంటే పోలీస్ వారికీ సమాచారం అందించాలని, లేని పక్షంలో సమాజంలో ఒకరిగా ఉన్న మనం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. మీమీ ప్రాంతాలలో, చుట్టుప్రక్కలలో ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినా, స్థానిక పోలీస్ వారికీ సమాచారం అందించడం ద్వారా వారిపై చట్టపరమైన తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని, మనందరం కలిసి గంజాయి రహిత కమిషనరేట్‌గా మారుద్దామని అన్నారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, మంథని సిఐ రాజు, గోదావరిఖని టూటౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, దివ్య, మంథని ఎస్ఐ రమేష్, ముత్తారం ఎస్ఐ సురేష్, నార్కోటిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ప్రిన్సిపల్ డాక్టర్ పి. విష్ణు వర్ధన్, విద్యార్థులు, ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.







# పెద్దపల్లి వార్త

## బిజెపి తిలక్‌నగర్ మండల కమిటీ నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త:



బిజెపి తిలక్‌నగర్ మండల కమిటీని నియమించారు. మండల కమిటీ అధ్యక్షులుగా ఐత పవన్ కుమార్, ఉపాధ్యక్షులుగా అభిషేకర్ గౌడ్, తోకల రాజకుమార్, పల్లెపు సంపూర్ణ, జనరల్ సెక్రెటరీలుగా బొడ్డుపల్లి రంజిత్, వడ్లకొండ ఆకాష్ గౌడ్, సెక్రటరీలుగా ఆడెపు కార్తీక్, రామగిరి నరేష్, వేల్పుల శ్రీనివాస్, చిలుముల స్వరూప, ట్రెజరర్ గా చెన్నూరు రమేష్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా నియమితులైన వారికి బిజెపి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి నియామకపు ఉత్తర్వులను గురువారం అందజేశారు. ఈ కమిటీ నియమకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, బిజెపి రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ కి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్‌కు, అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్‌కు మండల కమిటీ అధ్యక్షులుగా ఐత పవన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి మండల ప్రధానకార్యదర్శి గా బొడ్డుపల్లి రంజిత్‌కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి రంజిత్ కుమార్ నియమితులయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా పార్టీయే ఊపిరిగా పని చేస్తూ కష్ట పడి పనిచేస్తున్న గోదావరిఖని ఎల్‌బినగర్ 32వ డివిజన్‌కు చెందిన బొడ్డుపల్లి రంజిత్ కుమార్‌ను మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బిజెపి జిల్లా జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని మండల నూతన కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్, మండల అధ్యక్షులు ఐత పవన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన రమేష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా తిప్పరాజు రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మహ్మద్ నియాజ్ బదిలీపై వెళ్లడంతో మీర్ పేట్ నుండి వచ్చిన రమేష్ బాధ్యతలు స్వీకరించి మాట్లాడుత పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మున్సిపల్ ప్రత్యేక అధికారిని స్థానిక సంస్థల కలెక్టర్ సహకారాలతో పట్టణంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నాడు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంబులెన్స్ ఏర్పాటు గొప్ప పరిణామం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1లోని జిడికె 11వ గనిపై 24 గంటల పాటు అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని జిఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ నాయకులు, గని అధికారులు, ఉద్యోగులు అభ్యర్థన మేరకు స్పందించి వెంటనే గనిపై 24 గంటల పాటు అంబులెన్స్ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయటం గొప్ప విషయమని పేర్కొన్నారు. గతంలో గనిపై ఏదైనా ప్రమాదం, కార్మికుడు అస్వస్థతకు గురైతే ఏరియా హాస్పిటల్ నుండి అంబులెన్స్ రావటం జరిగేదని, జిడికె 11 ఇంక్లయిన్ గని దూరం అవటం వలన కొన్ని సమయాలలో అంబులెన్స్ రావటానికి సమయం పట్టునందున, ఈ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వెంటనే స్పందించి 24 గంటల పాటు అంబులెన్స్ గని వద్ద అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఏదేని ప్రమాదాలు జరిగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా ఆసుపత్రికి పంపించినట్లయితే ప్రమాద శాతం తగ్గుతుందని, ఈ గోల్డెన్ అవర్ సమయం చాలా కీలకమైందని తెలిపారు. ప్రతి ఉద్యోగి కుడా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రక్షణతో విధులను నిర్వహించాలని, ప్రమాద రహిత ఆర్జీ 1 ఏరియాగా తీర్చిదిద్దుటలో ప్రతి ఒక్కరూ కూడా భాగస్వాములు కావాలని జిఎం తెలిపారు. 24 గంటల పాటు గని వద్ద అంబులెన్స్ అందుబాటులో ఉంచటం ఒక మంచి ఆలోచన అని, అవసరమైతే ముందు ముందు కూడా అన్ని గనులపై అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూస్తామని పేర్కొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

## ప్రిన్సిపల్ సంజీవయ్య, కో ఆర్డినేటర్ పేరాల రాజిరెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ప్రభుత్వ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ సంజీవయ్య, కో ఆర్డినేటర్ పేరాల రాజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఈ సర్క్యులర్‌లో సమాచారం పొందుపరిచారు. ఈ నెల 12 నుంచి జూలై 11 వరకు నిర్దేశిత రుసుముతో, జులై 12 నుంచి ఆగస్టు 12 వరకు ఆలస్య రుసుముతో దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని చదువు మధ్యలో ఆపేసి విద్యార్థులు కానీ, వివిధ ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న 4వ తరగతి ఉద్యోగులు కానీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రీ కెవైసి అప్‌డేట్ చేసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఉద్యోగులైన భారత్, ఇండియన్ ఎల్‌పిజి గ్యాస్ వినియోగదారులు రీ కెైవిసి అప్‌డేట్ చేసుకోవాలని సింగరేణి ఆర్జీ 1 అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రీకెవైసి అప్‌డేట్ తప్పనిసరని వినియోగదారులందరూ డెలివరీ బాయ్ వద్ద ఉన్న మొబైల్‌యాప్ ద్వారా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఏదైనా వివరణ కావాల్సిన వారు డెలివరీ బాయ్‌ని సంప్రదించాలని తెలిపారు. ఈ రీ కెవైసి అప్‌డేట్‌ను జూలై 10 లోపు చేసుకొని యెడల రీఫిల్ సిలిండ్ బుకింగ్ లో సమస్యలు తలెత్తే ఉంటుందని తెలిపారు. అప్‌డేట్‌లో జాప్యానికి గ్యాస్ ఏజెన్సీలు ఎలాంటి బాధ్యత వహించిందని, ఆయిల్, గ్యాస్ కంపెనీవారు తెలిపారని పేర్కొన్నారు.

## రోడ్లపై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రోడ్లపై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేధించామని, ఎవరు కూడా కేజీ వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపై నడపరాదని కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్లపై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్‌తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని, దీనిపై సంబంధిత మండలాల తహశీల్దార్, ఎంపీడీవో, ఎంపిఓ, ఎస్‌హెచ్‌ఓ అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్లపైకి వచ్చిన కేజీ వీల్స్‌ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలు అయితే భవిష్యత్తు అంధకారం

### ఎస్సై నరేష్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు అయితే భవిష్యత్తు అంధకారం అవుతుందని ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మారకద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు నేటి విద్యార్థులు యువకులు మంచి అలవాటులను అలవాటు చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు గంజాయి లాంటి పదార్థాలను సేవించిన అమ్మిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు తల్లిదండ్రులు తమ పిల్లలు ఎదగాలని ఎన్నో ఆశలతో కష్టపడి వారిని చదివిస్తే కొందరు చెడు వ్యసనాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవడమే కాకుండా




తల్లిదండ్రులకు చెడ్డపేరు తీసుకొని వస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు నయాబ్ తహసిల్దార్ వి శ్రీనివాస్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డిడిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి మోహన్ రెడ్డి ఏఎస్ఐ సమ్మయ్య మండల విద్యాధికారి పి మోహన్ తదితరులు పాల్గొన్నారు .

# చొప్పదండి వార్త

# మల్యాల ఏ ఎస్ ఐ కి ప్రశంస పత్రం అందజేత

మల్యాల, ప్రభాతవార్త



కొండగట్టు ఆలయంలో జరిగిన చిన్న హనుమాన్ పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలలో విధి నిర్వహణలో విజయవంతం చేసినందుకు గాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాసును ప్రశంసించారు, ఈ మేరకు జిల్లా ఎస్పీ పంపించిన ప్రశంస పత్రాన్ని గురువారం మల్యాల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ నీలం రవి చేతుల మీదుగా ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ అందుకున్నారు, కార్యక్రమంలో ఏ ఎస్ ఐ రుద్ర కృష్ణ కుమార్ సర్కిల్ రైటర్ మహేష్ పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించిన హౌసింగ్ ఏఈ

గంగాధర,ప్రభాత వార్త..



గంగాధర మండలం గట్టుబుత్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వాటి పురోగతిని హౌసింగ్ ఏఈ యశ్వంత్, పంచాయితీ కార్యదర్శి పవన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ గట్టు బుత్కూర్ గ్రామం లో ఇప్పటివరకు 24 మంది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకే ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి రోమాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి

### అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధా రాజేంద్ర

**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ సుధా రాజేంద్ర అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో సంయుక్త వ్యాధుల నివారణ ఉచిత మందుల పంపిణీ లో



పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు ఆరోగ్య మహిళను తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు టిబి హెచ్ఐవి తదితర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన సిహెచ్ఓ వెంకటస్వామి ఎం ఎల్ హెచ్ పి శిరీష ఎల్ టి రవీందర్ నారాయణరెడ్డి ఆసుపత్రి ఏ ఎన్ ఎం లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# డయేరియా సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన



**చొప్పదండి ప్రభాతవార్త,** డయేరియా సోకకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన ఎంపీడీవో వేణు గోపాలరావు అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు ప్రస్తుతం వర్షాకాలం అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నాయని ఇంటి పరిసరాలు జాగ్రత్తగా పరిశుభ్రంగా చూసుకోవాలని సూచించారు తమ వైద్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని అన్నారు ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నయాబు తహసిల్దార్ వి శ్రీనివాస్ ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి పురపాలక సంఘం శానిటేషన్ ఇన్స్పెక్టర్ అంజయ్య సూపర్వైజర్ జి శ్రీదేవి పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# మాన్విత జ్ఞాపకార్థం స్కూల్ బ్యాగులు పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనిగుమ్లాపూర్ గ్రామానికి చెందిన ఉదారం శ్రీనివాస్ కూతురు "ఉదారం మాన్విత" జ్ఞాపకార్థం. గుమ్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి మాన్విత తండ్రి "ఉదారం శ్రీనివాస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థు లకు స్కూలు బ్యాగులు అందిస్తున్నారుఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ప్రభుత్వం నుండి బుక్స్ స్కూల్ యూనిఫామ్ అందిస్తున్నామని తెలిపారు గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు గ్రామస్తులు పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉదారం కనకచారి. బీసావేని రాజశేఖర్ గౌడ్..మెండే కొమురయ్య... ఇజ్జగిరి శ్రీనివాస్ కోట ప్రకాష్... ప్రభుత్వ టీచర్స్ సదాశివ.. మధు.. శ్రీలత. తదితరులు పాల్గొన్నారు ..

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

మల్యాల, ప్రభాతవార్త



జూలై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం అని ఘనంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు దు మల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7న గ్రామ గ్రామాన జెండా గద్దెలు నిర్మించి జెండా ఆవిష్కరణ చేయాలన్నారు, మల్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నలవాల సంజీవ్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్నారు, కార్యక్రమంలో నాయకులు మారపల్లి లక్ష్మణ్, తోడేటి బాబు, మల్యాల సతీష్, నక్క రాజన్న, మోతుకూల నరసయ్య, ముప్పారపు రవీందర్, బొల్లి కిషన్ ,దొనకొండ కాంతయ్య, చీర రాజమల్లు, బడుగు అంజయ్య మొండయ్య, సిద్దంకి శీను పాల్గొన్నారు

# వరద ముంపుకు గురి కాకుండా ముందస్తు చర్యలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

పదవి ముఖ్యం కాదని బాధ్యత ముఖ్యమని నిరూపించాడు జమ్మికుంట ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్. పదవి కాలం పూర్తయిన తరువాత ఏ నాయకుడైనా తన విధులను, బాధ్యతలను పట్టించుకోరు.... కానీ నరేష్ గౌడ్ తన విధులను, బాధ్యతలను వదలకుండా బాధ్యతలను నిర్వహించడానికి పదవులే ఉండనవసరం లేదని ఒక పౌరునిగా, బాధ్యతగల వ్యక్తిగా హౌసింగ్ బోర్డ్ కాలనీ వర్షాల కారణంగా ముంపుకు గురి కాకుండా వ్యక్తిగతంగా బాధ్యతగా మున్సిపల్ సిబ్బందితో ముందుండి వరద కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేయిస్తున్నారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద కాలువ సమస్య గురించి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ దృష్టి సారించి గత మూడు రోజులుగా జెసిబి ట్రాక్టర్లు ప్రైవేట్, మున్సిపల్ సిబ్బంది ద్వారా వరద కాలువలోని మట్టిని, చెత్తను కల్వర్ట్ల కింద ఉన్న బండలను, బంకమట్టిని తొలగించడం జరిగింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శ్రీరామ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ ముందు రోడ్డులో గల పెద్ద కల్వర్టు చెత్త బండరాళ్లతో నిండి ఉండగా గురువారం మున్సిపల్ సిబ్బందితో తొలగించడం జరిగిందని అన్నారు. హౌసింగ్ బోర్డ్ ప్రజలకు రానున్న వర్షాకాలం ఎలాంటి ఇబ్బంది ఉండదని మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# అభివృద్ధిలో వేములవాడను అగ్రగామిగా నిలుపుతా

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

వేములవాడ, ప్రభాతవార్త.

అభివృద్ధిలో వేములవాడను అగ్రగామిగా నిలుపుతానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడలోని 13, 14, 15, 16 వార్డుల్లో సైడ్ డ్రైన్, సిసి రోడ్లు, సిసి కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ముందుకు పోతున్నామని అన్నారు. పట్టణంలో 34 కుల సంఘ భవనాల నిర్మాణాల కోసం నిధులు కేటాయించామని, బహుశా వేములవాడ పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున కుల సంఘాలకు నిధులు ఎవరూ కూడా ఇవ్వలేదని తెలిపారు. సంతోష్ నగర్‌లో మహిళలు బతుకమ్మ తెప్ప నిర్మాణం చేపట్టాల్సిందిగా కోరగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గతంలో మంచినీటి సరఫరా కోసం ఇదే కాలనీలో 15 కోట్లతో మంచినీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వేములవాడ



పట్టణంలో రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. త్వరలో రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.76కోట్లతో టెండర్ కానున్నట్లు తెలిపారు. అందరి ఆలోచనలకు అనుగుణంగా వేమలువాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు.

## గోశాల నూతన సిబ్బందికి నియామక పత్రాల అందజేత

**-నేటి నుంచి విధుల్లోకి రావాలని ఆదేశం**

**-కోడెల కోసం పచ్చిగడ్డి పెంపకం స్థలాలు పరిశీలన**

**-జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన గోశాలలో పనిచేయుట కోసం నియమించిన సిబ్బందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 40 మందికి గాను ఈ రోజు 38 మంది సిబ్బందికి గురువారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. వారిని శుక్రవారం (నేటి) నుంచి విధులకు హాజరు కావాలని సూచించారు. వేములవాడ పరిధిలోని హన్మక్కపల్లిలో 25 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించారు. దానిలో కోడెల కోసం పచ్చిగడ్డి పెంచాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించగా. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్లతో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గురువారం హన్మక్కపల్లి, మర్రిపల్లిలో కేటాయించిన స్థలాలను పరిశీలించారు.

## మార్గదర్శిలో ఫ్రెషర్స్ డే

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం కొలనూరు మార్గదర్శి ఆవాస విద్యాలయం లో ఘనంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమం విద్యార్థులు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సు పెంచడానికి పాఠశాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కృషి ఎంతో అవసరమని విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదువుతేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఓటర్ జాబితా నుంచి మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ పేరు తొలగింపు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ మాజీ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు పేరును ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారు. ఈ మేరకు గురువారం ఓటర్ లిస్ట్ నుంచి తొలగించిన జాబితాను అంటించారు. ఇటీవల హైకోర్టు చెన్నమనేని రమేష్ తప్పుడు పత్రాల ద్వారా పౌరసత్వం పొందాడని, ఆయన జర్మనీ పౌరుడు కాదని నిర్ధారించింది. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారమే ఎన్నికల అధికారులు ఆయన పేరును ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారు. ఓటర్ లిస్ట్ నుంచి పేరు తొలగింపుపై అభ్యంతరాలు ఉంటే జులై రెండు లోగా తెలపాలని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చెన్నమనేని రమేష్‌బాబుపై జర్మనీ పౌరుడు కాదని వేసిన పిటిషన్ ఆధారంగానే ఓటును తొలగించినట్లు తెలిపారు.

## మూడపల్లి లో శుద్ధ జల కేంద్రంకు మరమ్మత్తులు

చందుర్తి జూన్ 26 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శుద్ధ జల కేంద్రం కు మరమ్మత్తులు చేపట్టారు, గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇదే గ్రామానికి చెందిన జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల అధినేత జువ్వాడి సాగర్ రావు తన తల్లిదండ్రుల స్మారకార్థం గత 10 సంవత్సరాల క్రితం గ్రామానికి తన సొంత డబ్బులతో శుద్ధ గల కేంద్రాన్ని అందజేశాడు, ప్రస్తుతం శుద్ధ జల కేంద్రం కు రిపేర్లు రావడంతో మళ్లీ 90,000 రూపాయలు కేటాయించి మరమ్మత్తులు చేయించాడు, గ్రామంలో గత సంవత్సరం ఎస్సీ కాలనీలో కూడా శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేయించాడు, గ్రామంలో నెలకొల్పిన శుద్ధ జల కేంద్రానికి రిపేరు రావడంతో గ్రామస్తుల కోరిక మేరకు 90 వేల రూపాయలను కేటాయించి మరమ్మత్తులు చేయించాడు, శుక్రవారం నుంచి మళ్లీ శుద్ధ జల కేంద్రం అందుబాటులోకి వస్తుందని గ్రామస్తులు తెలిపారు, సాగర్ రావు ప్రతి సంవత్సరం గ్రామంలో విద్యార్థులకు నోటుబుక్కులు అందజేస్తుంటారు, పలు సామాజిక సేవ కార్యక్రమాల నిర్వహిస్తున్న సాగర్ రావు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## డయేరియా వ్యాధి వ్యాప్తిపై అవగాహన సదస్సు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

చెల్పూర్ ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో గురువారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో డయేరియా వ్యాధి వ్యాప్తి పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డయేరియా వ్యాధి వ్యాప్తికి కారణాలు ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని, కలుషితమైన నీటిని వాడడం వల్ల వ్యాధి వ్యాప్తి చెందుతుందని అన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కలుషితం లేని నీటిని తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కే. కనకయ్య, ఎంపిఓ సాగి సతీష్ కుమార్, డాక్టర్ జరీనా, ఎంఈఓ బి. శ్రీనివాస్, వినయ్, సత్యం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## దీప దీప అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలో. రుద్రంగి చందుర్తి అధ్యక్షులు కందాలై వెంకటరమణ చార్యుల ఆధ్వర్యంలో ధూప దీప నైవేద్య సమావేశం రుద్రంగి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించగా ఇట్టి సమావేశానికి జిల్లా గౌరవ అధ్యక్షులు మారగంటి కొండమాచార్యులు, జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ, ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేష్ , కోశాధికారి వెంకటరమణాచార్యులు,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు మాధవాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల్లో పూజలు నిర్వహిస్తున్న ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, గత మూడు నాలుగు నెలల నుండి ధూప దీప అర్చకులకు వేతనాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే గౌరవ దేవాదాయ ధర్మాదాయ మంత్రివర్యులు కొండ సురేఖ అమ్మ తెలంగాణ ధూప దీప నైవేద్యకుల వేతనాలు విడుదల చేయాలని అభ్యర్థించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధూప దీప నైవేద్యాలు కలిసికట్టుగా ఉండి వారి వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాలచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్, గుంగళ్ల రవికుమార్, ప్రచార్య కార్యదర్శిలు చర్లపల్లి సీతారామ శర్మ ,కన్వీనర్ నవీన్, పారుగంటి ఆంజనేయ శర్మ , పంచరత్నాల మురళి, చందుర్తి ,రుద్రంగి , కోనారావుపేట్, ఇల్లంతకుంట, గంభీరావుపేట్, ముస్తాబాద్ సిరిసిల్ల, వేములవాడ, వీర్నపల్లి , ఎల్లారెడ్డిపేట ద్రౌపదీప అర్చక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పిటిసి

చందుర్తి జూన్ 26 ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన లాండే ప్రసాద్ జర్నలిస్టు కూతురు లాండే రాఘవి ఇంటర్మీడియట్ విద్యార్థిని అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం చందుర్తి జెడ్పిటీసీ సభ్యులు నాగం కుమార్ పరామర్శించారు, అలాగే అనుముల పెంటయ్య ఆనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించారు, జెడ్పిటిసి వెంట నాయకులు లింగంపల్లి సత్తయ్య, గసికంటి ప్రభాకర్, లాండే తిరుపతి, లాండే సత్యం,పసుల ప్రణయ్, లింగయ్య, ఎదురుగట్ల అజయ్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

# మంథని వార్త

## కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తా

టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు

మంథని,ప్రభాతవార్త:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అఖండ విజయం సాధించటానికి కాంగ్రెస్ పార్టీనీ సంస్థాగతంగా బలోపేతం చేయడానికి తాను నిరంతరం కృషి చేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు అన్నారు. గురువారం మంత్రి శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మంథని,ముత్తారం మండలాల సంస్థాగత ఎన్నికల సన్నహాక సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఐటీశాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆవరణలో నిర్వహించిన సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం లో మంథని మండలం,మంథని మున్సిపాలిటీకి, ముత్తార్నా మండలాలకు చెందిన మండల అధ్యక్షులు మరియు



గ్రామశాఖ అధ్యక్షులు మరియు నామినేటెడ్ పదవుల ఆశవాహుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణ లో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తుందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయని, అనేక మంది కార్యకర్తలకు పదవులు దక్కే అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమపథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలనీ అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వక్స్‌బోర్డు చైర్మన్ అజ్మత్ ఉలా హుస్సేన్,టీపీసీసి పరిశీలకుడు సంగీతం శ్రీనివాస్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌రహిత జిల్లా లక్ష్యంగా మంథనిలో యాంటీ డ్రగ్ డే ర్యాలీ

మంథని, ప్రభాతవార్త:

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి పోలీసులకు అందరు సహకరించాలని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ కోరారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యం,అక్రమరవాణా వ్యతిరేకదినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని సర్కిల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన 2 కే రన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాదీయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించాదీరు.చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతు బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా,ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు





చేస్తు తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు. యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగా కాకుండా పెద్దపల్లి జిల్లా డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చే వరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,భావితరాలకు డ్రగ్ ఫ్రీ సమాజాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదకద్రవ్యాలను విక్రయించిన, అక్రమ రవాణా చేసిన,వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే పోలీస్ కు సమాచారం అందించవలసిందిగా సూచించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న అన్ని విధ్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థిని,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, ఏసీపీ మడత రమేష్,మంథని సీఐ రాజు,గోదావరిఖని టూటౌన్ ఇన్స్‌పెక్టర్ ప్రసాదరావు,రామగిరి ఎస్సై శ్రీనివాస్,దివ్య,మంథని ఎస్ఐ రమేష్, ముత్తారం ఎస్సై నరేష్, యువత, స్థానిక ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతితో వెళ్తున్న అధికారులకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ,ప్రభాతవార్త:



పదోన్నతితో కూడిన బదిలీపై వెళ్తున్న సింగరేణి అధికారులను ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఓసిపి 1లో మేనేజర్‌గా విధులు నిర్వహించి ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పదోన్నతిపై వెళ్తున్న రమేష్, సేఫ్టీ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి మేనేజర్‌గా పదోన్నతిపై వెళ్తున్న కోటయ్య, ఓసిపి 1కు సీనియర్ పిఓగా వచ్చిన సాయి స్వరూప్‌ను ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గునిగంటి వెంకటస్వామి, జక్కుల దామోదర్,రాంరెడ్డి, శైలజ, కిషన్ నాయక్, మోతుకూరి సాంబయ్య, తోకల ప్రవీణ్ రెడ్డి,సతీష్,రాజన్న, రంగు దిలీప్,రఘు,తిరుమలేష్,ఆనంద్ కోటయ్య,రమేష్ తదితరులున్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తేలుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ర్యాలీ తీయడం జరిగింది.ప్లకార్డ్ ల ప్రదర్శన, పోస్టర్ ప్రదర్శన చేయడం,మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదని రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత మద్యపానం, ధూమపానం,మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని తెలియజేశారు.నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ ప్రాముఖ్యతను తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఓదెలలో పెద్దమ్మ తల్లి బోనమెత్తిన మాజీ సర్పంచ్

ఓదెల, ప్రభాతవార:



ఓదెల మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయినా పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా ముదిరాజు కులస్తుల తో కలిసి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పెద్దమ్మతల్లి బోనం ఎత్తుకొని అలాగే మహిళలు బోనాలతో డప్పు చప్పట్ల మధ్యలో శివసత్తి పూనకాలతో టపాసులు కాల్చుకుంటూ పెద్దమ్మతల్లి దేవాలయానికి బయలుదేరి మొక్కులు సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ ముదిరాజుల కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాల సందర్భంగా ముదిరాజులు బోనాల మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.ముదిరాజ్ కుటుంబీకులకు,గ్రామమండల ప్రజలు సుఖ సంతోషాలతో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని ఆ పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, సంఘం అధ్యక్షులు మంద కొమురయ్య,మాజీ అధ్యక్షులు మంద కుమారస్వామి, మాజీ అధ్యక్షులు డైరెక్టర్ తూడి రాజయ్య,డైరెక్టర్లు తూడి సురేష్, పెండం రాములు,తూడి ప్రవీణ్, పిట్టల రవీందర్, పెండం ఓదెలు,మంద కృష్ణమూర్తి తో పాటు ఇతర డైరెక్టర్లు సంఘం సభ్యులు మహిళలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లపై కేజీవీల్స్ తిప్పితే కఠిన చర్యలు తప్పవు

గోదావరిఖని, ప్రభాతవార:

ట్రాక్టర్ ఓనర్లు కెజీవీల్స్ ను రోడ్లపై తిప్పితే కఠినచర్యలు తీసుకుంటామని అంతర్గాం తహాశీల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహాశీల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ యాజమానులతో సమావేశం నిర్వహించి తహాశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడారు. కేజీవీల్స్ రోడ్లపై తిప్పితే రహదారులు చెడిపోతాయని పేర్కొన్నారు.కేజీవీల్స్ కారణంగా వాహనదారుల రాకపోకలకు ఆటంకం కలుగడంతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటాయని అన్నారు. కేజీవేల్స్‌ను రోడ్ల పై తిప్పుతూ దొరికితే మొదటిసారి రూ.5వేలు, రెండవ సారి 10వేలు, మూడవసారి 20 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంపిడివో వేణు మాధవ్, నాయబ్ తహాశీల్దార్, తిరుపతి, మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్, పి ఆర్ ఇంజనీర్ రాజ్ కుమార్, ట్రాక్టర్ యాజమానులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తా

నూతన మున్సిపల్ కమిషనర్ వెంకన్న

మంథని,ప్రభాతవార్త:




మంథని మున్సిపల్ అభివృద్ధికి అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తా నూతన మున్సిపల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. గురువారం మున్సి పల్ కార్యాలయంలో నూతన కమిషనర్ గా బాధ్యతలను స్వీకరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారముతో మున్సిపల్ అభివృద్ధి చేస్తాం తెలిపారు. మంథని మున్సిపల్ వార్డులో సమస్యలు పారిశుద్ధ్య,వాటర్‌సప్లయ్,వీధి దీపాలు ఉంటే తెలపాలని వాటిని పరిష్కారం కొరకు తక్షణమే చర్యలు తీసుకోబడునని తెలిపారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకన్నను మున్సిపల్ సిబ్బంది అభినందించారు.

## మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన ర్యాలీ

మంథని రూరల్, ప్రభాత వార్త:



మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామం పరిధిలో ఉన్న మేరీ మీడియట్రిక్స్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులచే గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రయోజనాల గురించి సభ నిర్వహించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. సే నో టు డ్రగ్స్ అని నిదానంతో పెద్ద ఎత్తున విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేరీ మీడియట్రిక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుని సెబస్టియన్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందనున్న ఏరియా ఇంజనీర్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెలాఖరులో పదవీ విరమణ పొందనున్న సింగరేణి ఆర్జీ 1 ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వరరావు ను జిడికె 2, 2 అండ్ 5 గని అధికారులు గురువారం ఘనంగా సన్మానించారు.ఏరియా ఇంజనీర్ ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యా లతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎల్.రమేష్, గని మేనేజర్ అనిల్ గబాలే,ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, గని రక్షణాధికారి, సిఎంఓఎఐ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## గొల్లపల్లి ఎస్సైగా కృష్ణసాగర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపెల్లి సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎం కృష్ణసాగర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా కడెం మండలంలో ఎస్సైగా విధులు నిర్వహించారు బుధవారం బదిలీపై గొల్లపల్లికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం,మద్యం వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతి భద్రత ల పర్యవేక్షణలో ఎవరిని ఉపేక్షించే లేదని ప్రజలందరూ సహకరించాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గొల్లపల్లిలో ఎస్సైగా విధులు నిర్వహించిన చిర్ర సతీష్ డీఎస్ బి జగిత్యాల కు బదిలీపై వెళ్లారు.

## మాదక ద్రవ్య నివారణపై అవగాహన ర్యాలీ

పెగడపల్లి, ప్రభాతవార్త:




మాదకద్రవ్య నివారణపై పెగడపల్లి మండల కేంద్రంలో ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్య నివారణ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులతో కలసి పెగడపల్లి అంబేద్కర్ విగ్రహం నుండి మోడల్ స్కూల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసికంగ ఆరోగ్యం దెబ్బతింటుందని, విద్యార్థుల జీవితాలను ఇది పూర్తిగా నాశనం చేస్తుందని, మత్తు వ్యసనం నేరాలకు దారితీస్తుందని, యువత మేలుకొని ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, విద్యార్థులు,ఉపాధ్యాయిలు, పెగడపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి విరమణ తర్వాత ప్రశాంత జీవితం గడపాలి

**జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము**

పెగడపల్లి, ప్రభాతవార్త:



పదవి విరమణ తర్వాత ప్రశాంత జీవితం గడపాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారు. మండలంలోని అయితుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి పదవి విరమణ సమావేశం గురువారం జరిగింది. పదవి విరమణ పొందుతున్న భాగ్యవతి దంపతులను విద్యాధికారి రాము సన్మానించారు. సమావేశంలో విద్యాదికారి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ విద్యా శాఖలో సమర్ధవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు భాగ్యవతిని అభినందించారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ బోయిన్పల్లి ఆనందరావు గారు, ఉపాధ్యాయ సంఘం నాయకులు రాజిరెడ్డి, బోనగిరి దేవయ్య, మునీందర్, శ్రీధర్, లచ్చయ్య, లక్ష్మణ్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేస్తే చట్టరీత్యా చర్యలు

**-ఎస్సై కిరణ్ కుమార్**

పెగడపల్లి, ప్రభాతవార్త:



మైనర్లు డ్రైవింగ్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మైనర్ డ్రైవర్లు, వారి తల్లిదండ్రులకు పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడిపించడమూ చట్టరీత్యా నేరమని, ఇది తల్లిదండ్రుల నిరక్ష్యం వల్లనే జరుగుతుందన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని హెచ్చరించారు. అలాగే మైనర్ లకు వాహనం ఇచ్చినచో వాహనం ఓనర్ పై కూడా కేసు నమోదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మైనర్ డ్రైవర్లు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య నివారణపై అవగాహన కార్యక్రమాలు

ధర్మపురి, ప్రభాతవార్త:





అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ధర్మపురి పట్టణంలో అబ్కారీ , పోలీస్ శాఖల ఆధ్వర్యంలో గురువారం వేరువేరుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అబ్కారీ శాఖ సీఐ మహేంద్ర సింగ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల , ఆంగ్లో వేదిక్ కాన్వెంట్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. తదుపరి నంది విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడగా వారిచే మాదక ద్రవ్యాల నివారణ కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరిన టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

హైదరాబాద్ లోని టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ల ఆధ్వర్యంలో గురువారం (33) జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలైన సిపియస్ రద్దు, నూతన పిఆర్సి మంజూరు, వివిధ శాఖలలో పదోన్నతులు మరియు జిల్లాలోని ఉద్యోగుల ఇతర సమస్యల గురించి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు వివరించి త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరినారు. వారి వెంట జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మకు బోనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆషాఢ మాసం ప్రారంభం సందర్భంగా గురువారం గొల్లపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యం లో పోచమ్మకు మహిళలు తొలి బోనం తీసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాఢ మాసం ప్రారంభం లో గ్రామ దేవత పోచమ్మ కు బోనాలు తీసి మొక్కులు చెల్లించటం అనవాయితీ గా వస్తుంది కాగా గ్రామీణ ప్రాంతాలలో ప్రతి గ్రామం లో విశ్వబ్రాహ్మణులు తొలి బోనం తీసి అందరిని చల్లంగా చూడాలని వేడుకుంటారు. బుధవారం అమావాస్య నుండి ఆషాడమాశం ప్రారంభమవుతుండటంతో సంఘ భవనం వద్ద నుండి డప్పు చప్పుళ్లు,మహిళ ల నెత్తిన బోనాలతో పిల్లలు,పెద్దలు ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి బోనాలతో తరలి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన అనంతరం పోచమ్మ తల్లికి, పోతు లింగానికి బోనాన్ని(నైవ్నేద్య) సమర్పించి చల్లగా చూడమని వేడుకున్నారు. కుటుంబ సమేతంగా తల్లి ఆశీర్వాదాన్ని తీసుకుని యాటలు, కోళ్లతో మొక్కు లు తీర్చుకున్నారు. కాగా, బోనాల సందడితో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శి శ్రీ కోటి భూమయ్య,ఎదులాపురం లక్ష్మణ చారి ,నరసింహ చారి, దుంపటి శ్రీనివాస్,ఎదులాపురం భాస్కరాచారి,పోలికల రాజ గణేష్,వెంగళపూర్ మాజీ సర్పంచ్ బలభక్తుల అనిత,దేవరకొండ శ్యాంసుందర్, యూత్ అధ్యక్షులు దేవరకొండ కరుణాకర్, కుమార్,రాజేందర్, రాజన్న, శంకరయ్య, నిరంజన్ మహిళలు పాల్గొన్నారు

## నృసింహుడి హుండీ ఆదాయం రూ.71.53 లక్షలు



ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన7 ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించగా రూ.71,53,190 ఆదాయం సమకూరింది. మార్చి 21, 2025 నుండి జూన్ 26,2025 వరకు 98 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది. అలాగే మిశ్రమ బంగారం 68 గ్రాములు, మిశ్రమ వెండి 7 కిలోల 400 గ్రాములు సమకూరాయి. 98 రోజుల కాల పరిమితికి సంబంధించి ఇప్పటివరకు లభించిన హుండీ ఆదాయంలో ఇదే అత్యధికమని ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు లెక్కించిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పట్టు తప్పుతున్న ప్రజా పాలన....

**-పదహారు నెలల నుండి సాగుతున్న ప్రత్యేక అధికారుల పాలన**

**-సమస్యలతో తల్లడిల్లుతున్న ప్రజలు నిధుల లేమి**

**-పని భారంతో కార్యదర్శుల బెంబేలు**

**-స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న నాయకులు**

బీర్ పూర్ ప్రభాతవార్త:







జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడిన నూతన మండలం. మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన ఏర్పడి 16 నెలలు గడుస్తున్నాయి. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పట్టుతప్పుతున్న ప్రజా పాలన గ్రామాలలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు పూర్తిస్థాయిలో చేరకపోవడంతో ప్రజలు ప్రభుత్వ పథకాల కోసం సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు.గ్రామ సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు 16 నెలలు గడుస్తుండటంతో పాటు ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎంపీపీల పదవి కాలం కూడా ముగిసి 13 నెలల కాలం అవుతుంది. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. గత 16 నెలల నుండి గ్రామాల్లో ప్రత్యేక పాలన కొనసాగుతుండటంతో గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ లకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు తెలియజేస్తున్న సమస్యలను నిరంతరం తీర్చడానికి కృషి చేస్తున్నారు. గ్రామాలలో ఇటీవల కార్యదర్శులకు పని భారం పెరగడంతో పాటు వివిధ సర్వేలను కూడా కార్యదర్శులు నిర్వహించాలని తెలపడంతో కార్యదర్శులు తమ విధులు నిర్వహించలేక మరోవైపు సర్పంచుల విధులు కూడా నిర్వహించలేక తలకు మించిన భారంతో అవస్థలు పడుతూ గ్రామాల్లో సమస్యలు రాకుండా నిరంతరం కష్టపడుతున్నారు. చాలా గ్రామాలలో ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలకు అందుబాటులో ఉండటం లేదు. ఒక్కొక్క ప్రత్యేక అధికారులకు మూడు నాలుగు గ్రామాలు కేటాయించడంతో వారి సొంత ఉద్యోగ విధులు నిర్వహించలో గ్రామాల్లో ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించాలో తెలియక ఎక్కడ అందుబాటులో ఉంటున్నారో ఎప్పుడు అందుబాటులో ఉంటారోనని ప్రజలు తెలుపుతున్నారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో లేకుండా గ్రామ కార్యదర్శులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నప్పటికీ వివిధ సర్వేల విధులతో ఎప్పుడు ఎక్కడ ఉంటున్నారో ఏ మీటింగ్ లో పాల్గొనాలి వస్తుందో వారికే తెలియని పరిస్థితి ఏర్పడింది. వివిధ సర్వేల నిర్వహణ భారంతో కార్యదర్శులు సర్వే పనుల్లో మీటింగ్లో బిజీగా ఉండటంతో గ్రామ పంచాయతి లలో అందుబాటులో లేకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల గురించి గానీ ఇతర పనుల గురించి గానీ సందేహాలను నివృత్తి చేసుకోలేక ప్రజలు వారి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో సర్పంచ్ గా, ఎంపీటీసీగా పనిచేసి పదవి కాలం అయినవారు గ్రామ సమస్యల పైన పెద్దగా పట్టించుకోవడం లేదు. త్వరలో ఎన్నికలు ఉంటాయని చెబుతుండటంతో ఎప్పుడు ఎన్నికలు వస్తాయోనని మళ్లీ రిజర్వేషన్లు ఎలా ఉంటాయో అని తమకు అనుకూలంగా ఉంటాయో ఉండవో అని వారు ప్రజలను వారి సమస్యలను పట్టించుకోవడం లేదు. అదేవిధంగా అందరూ నాయకులు తమ తమ రిజర్వేషన్ల గురించే దృష్టి పెట్టడంతో గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చిన ప్రజలు అధికారుల పైన ఆధారపడి ఉండాల్సి వస్తుంది. మరోవైపు వర్షాకాలం ముంచుక రావడంతో వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉండటంతో పరిశుద్ధ నిర్వహణ సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. గ్రామాలకు కేటాయించాల్సిన నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ భారంగా మారుతుంది. కొన్ని గ్రామాల్లో పరిశుద్ధ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. అదేవిధంగా రైతులకు తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులు గతంలో చూసుకునేవారు. ప్రస్తుతం అందరూ మాజీలు కావటంతో మండల స్థాయిలో కొద్దిమంది అధికారులు కూడా మారిపోవడంతో మాజీ సర్పంచులు అధికారుల వద్దకు వెళ్లలేక పోతున్నారు. ప్రస్తుతం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో వరి నారుమల్లు వేయటం నార్లు వేయడంతో పాటు ఇతర పురుగుమందులు యూరియా బస్తాలు మొదలైనవి అవసరాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటే వారి ద్వారా ప్రజలు తమ సమస్యలను తీర్చుకునే అవకాశం ఉండేదని వాపోతున్నారు. ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిన రుణమాఫీ గాని చాలామందికి వర్తించకపోవడంతో రైతులు వ్యవసాయ కార్యాలయాలు బ్యాంకుల చుట్టూ తిరిగారు. అదేవిధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతు భరోసా డబ్బులు రాని రైతులు తమ సమస్యను చెప్పుకోవడానికి వ్యవసాయ అధికారుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు యువ వికాస్ లోన్లు వీటికి సంబంధించిన వివరాలు కూడా ఎవరికి చెప్పుకోవాలో సందేహాలను ఎవరిని అడగాలో తెలియక మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కొందరు సమస్యలను పట్టించుకుంటే మరి కొందరు పదవులు లేవని చెప్పి సమస్యలను పట్టించుకోకపోవడంతో ప్రజలు ఎక్కడికి వెళ్లాలో ఎవరికీ చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. ఈ సందర్భంలో సర్పంచులు ,ఎంపీటీసీలు, జడ్పిటిసి, ఎంపీపీ నాయకులు పదవులలో ఉంటే వారి వారి గ్రామాలకు సంబంధించిన రైతుల సమస్యల పైన అధికారుల చుట్టూ తిరిగే అవకాశం ఉండేదని ప్రజలు వాపోతున్నారు. 16 నెలల నుండి స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ఆశావాహులు రిజర్వేషన్ల పైన ఆధారపడి ఉన్నారు. ప్రభుత్వం ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుందోనని ఎదురు చూస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు లేని లోటును అధికారులు ఎంతగా అధికారులు ప్రజల సమస్యలు తీరుస్తున్నప్పటికీ విధుల భారం పెరగడం వలన గ్రామాలలో ప్రజా పాలన పట్టు తప్పుతుంది.

---

# మాధకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వరరావు**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మాధకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మెటుపల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాధకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మనోహర్ గార్డెన్ లో గురువారం పట్టణంలోని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు,మెటుపల్లి డిఎస్పీ రాములు హాజరయ్యారు. ఈసంద ర్భంగా సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ..నేటి యువత మత్తు పదార్థాలకు బానిసగా మారి,తమ విలువైన జీవితాల్ని చిత్తు చేసుకోవద్దని, డ్రగ్స్ పై కఠినవైఖరి అవలంభిం చాలని అన్నారు.వివిధ రకాల మాదక ద్రవ్యాలు విద్యార్థులకు అందుబాటులోకి రావడం దురదృ ష్టకరం అని,మాదకద్రవ్యాల దుర్వినియోగ బాధితులకు చట్టపరమైన సేవలు మాదకద్రవ్యాల ముప్పు నిర్మూలన 2015 పథకం నేటి యువతని రక్షి ంచడం కోసం ప్రభుత్వం రూపొందించిందని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రజలకు అవగాహన లేక నేటి విద్యార్థులు,యువత మాధకద్రవ్యాల మత్తులో చిత్తవు తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.పోలిసులు కూడా డ్రగ్స్ వాడకం,విక్రయ ప్రాంతాలపై దృష్టి సారించి,వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సూచించారు.డ్రగ్స్ ఆకర్షణకు నేటి టీనేజ్ విద్యార్థులు దూరంగా ఉండి,చదువుపై మాత్రమే దృష్టి సారిస్తే భవిష్యత్తు బంగారు మయం అవుతుందన్నారు.అనంతరం డిఎస్పీ రాములు మాట్లాడుతూ..యువత పురోగతికి,భావి జీవితానికి అవరోధంగా నిలుస్తున్న మాధకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ రూపొందించిన వివిధ నినాదాలు గల పోస్టర్లని ఆవిష్కరణ చేసారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి సీఐ అనిల్ కుమార్,ఎక్స్ యిజ్ సీఐ వినోద్ కుమార్,ఎస్.ఐ కిరణ్ కుమార్,మండల విద్యాదికారి మేకల చంద్రశేఖర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి , ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్,వివిధ పాఠశాలకు చెందిన సుమారు 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

















